

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 16 జూన్ 2024 10 పేజీలు


### సమీకృత రైతు మార్కెట్ నిర్మాణానికి
# మోక్షం ఎప్పుడో...!

- పాత మార్కెట్ కూల్చి ఏడాది దాటినా కొత్తది కట్టని వైనం...
- కూరగాయల క్రయవిక్రయాలకు మార్కెట్ కరువు...
- సమీకృత రైతు బజార్ నిర్మించాలని రైతుల వేడుకోలు



2లో..

**సూర్య గంభీరావుపేట**

మండల కేంద్రంలో కూరగాయల వ్యాపారులు ఎండ వాన చలి లెక్కచేయకుండా రోడ్లపైనే ప్రతిరోజు కూరగా యల క్రయవిక్రయాలు చేపడు తున్నా రు. వర్షాకాలం సమీపిస్తుండ డంతో వ్యాపారుల తిప్పలు అన్ని ఇన్ని కావు. గత పాలకులు సమీకృత మార్కెట్ నిర్మిం చాలని ఉద్దేశంతో పాత కూరగా యల మార్కెట్ తో పాటు పక్కనే ఉన్న గ్రామ పంచాయతీ భవనాన్ని కూల్చివేశారు. నూతన మార్కెట్ నిర్మాణం చేపట్టక ముందే సర్పంచుల పదవీకాలం ముగియడం, ఎన్నికల కోడ్ రావడం వలన నిర్మాణం చేపట్టలేదు. దాదాపు సంవత్సర కాలం నుండి కూరగా యలను ఎండకు ఎండుతూ వానకు నానుతూ రోడ్లపైనే క్రయవిక్రయాలు కొనసాగి స్తున్నారు.మండల కేంద్రానికి ప్రతిరోజు వివిధ గ్రామాల నుండి సుమారు 100 మంది రైతులు కూరగాయలు అమ్ముకోవడానికి వస్తు పోతూ ఉంటారు. తై బజార్ కూరగాయలు విక్రయాల కోసం ఒక్కొక్కరి నుంచి రోజుకు రూ.20 వసూలు చేస్తున్నారు. మార్కెట్లో ఎక్కువమంది మహిళలు ఉండడంతో మూత్రశాలలు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పాత గ్రామపంచాయతీ ఆవరణలో ఇంటిగ్రేటెడ్ సమీకృత మార్కెట్ నిర్మించాలని రైతులు మండల ప్రజలు కోరుతున్నారు.

### ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో
# కలెక్టర్ల బదిలీలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అనురాగ్ జయంతి, కరీంనగర్



సత్య ప్రకాష్, జగిత్యాల

రాష్ట్ర ప్రభుత్వం సాధారణ బదిలిలలో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కలెక్టర్ల బదిలీలు జరిగాయి.అందులో భాగంగా కరీంనగర్ నూతన కలెక్టర్‌గా అనురాగ్ జయంతి,జగిత్యాల జిల్లా నూతన కలెక్టర్‌గా సత్య ప్రకాష్,పెద్దపల్లి కలెక్టర్‌గా కోయ శ్రీహర్ష,సిరిసిల్ల కలెక్టర్‌గా సందీప్ కుమార్ ఝా లను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.



కోయ శ్రీహర్ష, పెద్దపల్లి



సందీప్ కుమార్ ఝా, సిరిసిల్ల

ఎమ్మెల్యే ఎమ్మెల్సీ హోదాలో ఉండి

# అక్రమ కట్టడాలను ప్రోత్సాహిస్తున్నారు

**సూర్య జగిత్యాల**

వివరాలు 8లో..

### సూర్య కథనానికి స్పందన
# విద్యుత్ మరమ్మతులు చేసిన అధికారులు

- స్థానిక లైన్ మెన్ బదిలీ
- సూర్య యాజమాన్యానికి రైతుల కృతజ్ఞతలు





**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

సూర్య ఎఫెక్ట్

కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామ పరిధిలోని రైతులు కరెంట్ తీగలు తెగిపడి విద్యుత్ సరఫరా లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో నేటి సూర్య దిన పత్రిక ప్రతినిధి దృష్టికి తీసుకురాగా సూర్య దినపత్రికలో ప్రచురించిన "రైతు ప్రభుత్వంలో కర్షకులకు కరెంట్ కష్టాలు"అనే కథనానికి ఎట్టకేలకు అధికారులు స్పందించారు. శనివారం కాల్వ శ్రీరాంపూర్ ట్రాన్స్ కో ఏ డి ఈ మధుకర్, ఏ ఈ శ్రీనివాస్‌లు పరిశీలించి దగ్గరుండి విద్యుత్ మరమ్మతులు చేయించారు. తెగిన కరెంటు తీగలను, నేలకు దగ్గరగా ఉన్న లూజువైర్లను, నేలకొరిగిన విద్యుత్తు స్తంభాలను సరి చేశారు. అదేవి ధంగా రైతుల వ్యవసాయ మోటార్ల వద్ద ఎదుర్కొంటున్న కరెంట్ ఇబ్బందులను తమ దృష్టికి తీసు కురావాలని రైతులకు సూచించారు. గ్రామంలోని కరెంటు సమ స్యలను రెండు మూడు రోజుల్లో తీరుస్తామని ఏడిఈ మధుకర్ తెలిపారు. స్థానిక లైన్ మెన్ ఆషాడపు శ్రీనివాస్‌ను తాత్కాలిక బదిలీ చేస్తూ, మంగపేట లైన్ ఇన్స్పెక్టర్ రాజయ్యకు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. గత పది రోజుల నుండి అధి,కారుల చుట్టూ తిరిగిన పట్టించుకోలేదని సూర్య యాజమాన్యం సూర్య పత్రికలో ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించి విద్యుత్తు మరమ్మతులు చేయడం పట్ల రైతులు సూర్య యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

### అత్యంత పకడ్బందీగా పారదర్శకంగా
# మెడికల్ బోర్డు



- అనారోగ్య సమస్యలు ఉంటేనే అన్ ఫిట్
- ఎలాగైనా అన్ ఫిట్ చేయిస్తామని ప్రలోభ పెట్టే వారిని నమ్మొద్దు
- మోసగాళ్ల వివరాలను 9491144104 నెంబరుకు ఫోన్ చేసి లేదా వాట్సప్ లో పంపించండి
- సింగరేణి కార్మికులను మోసగించే వారిని కటకటాల్లోకి పంపుతాం
- సిఅండ్ఎండీ నూనావత్ బలరాం హెచ్చరిక

**సూర్య, సెంటినరీ కాలనీ**

అనారోగ్య కారణాల వల్ల ఉద్యోగం చేయలేకపోతున్న కార్మికుల కోసం ప్రతినెల నిర్వహించే మెడికల్ బోర్డును అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, తీవ్ర అనారోగ్య సమస్యలు ఉన్న ప్రతి కార్మికుడిని తప్పనిసరిగా అన్ ఫిట్ చేయడం జరుగుతుందని, ఈ విషయంలో ఏ ఇతరుల ప్రమేయం ఉండదని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. కొందరు మోసకారులు కార్మికుల వద్దకు వెళ్లి మెడికల్ బోర్డులో ఎలాగైనా అన్ ఫిట్ చేయిస్తామని, వారసులకు ఉద్యోగాలు పెట్టిస్తామని ప్రలోభపెడుతున్నట్లు తెలుస్తోందనీ, ఇటువంటి మోసకారులను ఎవరూ నమ్మవద్దని హెచ్చరించారు. సింగరేణి మెడికల్ బోర్డును పారదర్శకంగా నిర్వహించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని.. అక్రమార్కులు ఎవరైనా సరే ఉక్కు పాదం మోపాల్సిందిగా ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపారు. అలాగే సింగరేణి యాజమాన్యం విజ్ఞప్తి మేరకు రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ), నేర దర్యాప్తు సంస్థ(సీఐడీ)లు కూడా సింగరేణి మెడికల్ మిగతా 2లో...

# సమీకృత రైతు మార్కెట్ నిర్మాణానికి మోక్షం ఎప్పుడో...!

(మొదటి పేజి తరువాయి)

## సమీకృత మార్కెట్ ఏర్పాటు చేయండి



కూరగాయలు అమ్ముకోవాలంటే రోడ్లపై వ్యాపారం కొనసాగిస్తున్నాం. ఎన్నో ఇబ్బందులు పడుతున్నాం. ఎండకు వానకు గొడుగు పట్టుకుని కూరగాయలు విక్రహిస్తున్నాం. పాత మార్కెట్ కూలగొట్టిఏడాది దాటినా కొత్త మార్కెట్ కట్టడం మర్చిపోయారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమీకృత మార్కెట్ భవనాన్ని నిర్మిస్తే అన్ని విధాలుగా బాగుంటుంది.

-నారాయణ కూరగాయల వ్యాపారి, జిల్లెల్లపల్లి ..

## ఎండకు ఎండుతూ వానకు నానుతున్నాం



గంభీరావుపేటలో కూరగాయల మార్కెట్ లేక రైతులందరం చాలా ఇబ్బందులు పడుతున్నాం. మార్కెట్లో కనీస సౌకర్యాలు లేక మహిళలు ఇబ్బందులు పడుతు న్నాం. ఎండకు ఎండుతూ వానకు నానుతున్నాం.ఎండకు కూరగాయలు కుళ్లిపోతున్నాయి. రోజంతా ఎండలో ఉండడం వలన అనారోగ్యాల పాలవుతున్నాం. ప్రభుత్వం వెంటనే స్పందించి వెంటనే సమీకృత రైతు బజార్ ను నిర్మించాలి.

-చెంద్రకళ కూరగాయల వ్యాపారి, గంభీరావుపేట ...



# సింగరేణిలో లాంగ్ స్టాండింగ్ అధికారులను బదిలీ చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో సిఅండ్ఎండీ మారిన లాంగ్ స్టాండింగ్ అధికారులు మారడం లేదని, లాంగ్ స్టాండింగ్ అధికారులను వెంటనే బదిలీ చేయాలని బిజెపి పార్టీ రామగిరి మండల అధ్యక్షులు మోలుమూరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కంపెనీలో గత కొన్ని సంవత్సరాలుగా వివిధ డివిజన్ లలో పనిచేస్తున్న అధికారులు కంపెనీలో తిష్ట వేసి కూర్చున్నారని, ఫోకల్ పాయింట్ అధికారులు కూడా మార్చకపోవడం బాధాకరమని, సింగరేణి కంపెనీలో మూడు లేదా ఐదు సంవత్సరాల తర్వాత తప్పనిసరిగా బదిలీ చేయాలని నిబంధన ఉన్న కూడా బదిలీ కాకుండా ఆ యొక్క డివిజన్ లో వారికి ఉన్న అధికార పార్టీ గుర్తింపు సంఘాలతో పై అధికారుల పైన ఒత్తిడి తెచ్చి ఆ యొక్క డివిజన్ లో ఉంటున్నారని అన్నారు. కొందరు అధికారులు సింగరేణి కంపెనీ ఒకే కుటుంబం, ఒకే గమ్యం, ఒకే లక్ష్యం అని చెప్పే యాజమాన్యం కొందరు అధికారులకు ఒక న్యాయం, మరి కొందరికి ఒక న్యాయమని అంటున్నారని అన్నారు. ప్రజా ప్రతినిధులకు, గుర్తింపు సంఘం నాయకులు ఉన్నవాళ్లకు మంచి పోస్టింగులు ఇస్తున్నారని, సక్రమంగా పనిచేసే ఉద్యోగులకు మంచి పోస్టులు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. సింగరేణి కంపెనీ అభివృద్ధి పని చేసే వాళ్లకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల బదిలీలు వెంటనే చేయాలని, లేని పక్షంలో బిజెపి పార్టీ పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, సీనియర్ నాయకులు మెరుగు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు ఉంటే దృష్టికి తీసుకురండి

**-ఉన్నత అధికారుల సహకారంతో పరిష్కరిస్తాం**

**-రామగిరి విద్యుత్ ఏఈ కోరండ్ల**

**సూర్యసెంటినరీ కాలనీ**

విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని రామగిరి మండల విద్యుత్ ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డి తెలిపారు. రామగిరి మండలం బేగంపేట సెక్షన్ పరిధిలో గల గ్రామాలలోని విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి విద్యుత్ సమస్య ఉన్న రత్నాపూర్ గ్రామంలోని బేగంపేట సెక్షన్ ఆఫీస్ నందు ఇవ్వగలరని తెలిపారు. వినతి పత్రాలను పరిశీలించి, ఆ పనులను త్వరితగతిన పూర్తి చేయబడునని తెలిపారు. ఇప్పటి వరకు బుధవారంపేట గ్రామంలోని రామాయపల్లె సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి లైన్ల కింద మరియు ఎల్టీ లైన్లలో వంగిన పోళ్లను, తెగిన స్టెలను సరి చేయడం జరిగిందనీ, మిగిలినవి కూడా సరి చేస్తామని తెలిపారు. రైతులు పొలాలలో వేసిన పోల్స్ కు స్టేవైర్ కట్ చేస్తుండటం వలన పోల్ వంగిపోయి వైర్ లు క్రిందకు జరుగుతున్నాయని, దయచేసి స్టేవైర్ లను కట్ చేయవద్దని కోరారు. పోల్ డ్యామేజ్ అయిన, మధ్య పోల్ వెయ్యాలన్న కూడా స్టాఫ్ చూసి తొందరలోనే వేయిస్తామని తెలిపారు. వ్యవసాయ బోర్ లకు కరెంట్ కనెక్షన్ కావాలంటే మీ సేవలో అప్లై చేసుకొని తగిన డబ్బులు చెల్లించినచో వారికి కరెంట్ కనెక్షన్ ఇవ్వబడునని తెలిపారు. ఇంటికి గాని, షాప్ లకు కరెంట్ కావాలంటే వెంటనే ఇస్తామని తెలియచేసారు. ప్రతి సోమవారం ప్రజావాణి వినియోగదారుల కోసం రత్నాపూర్ గ్రామంలోని బేగంపేట సెక్షన్ ఆఫీస్ లో ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. వినియోగదారులందరూ ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

## కార్పొరేట్ విద్యాసంస్థల

# దోపిడీని అరికట్టాలి

**సూర్య, హుజురాబాద్**



కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని పుస్తకాల పేరుతో అధిక ధరలకు అమ్మడాన్ని అరికట్టాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం (బిఆర్ఎస్వి) హుజురాబాద్ టౌన్ అధ్యక్షులు విడపు అనురాగ్ అన్నారు. శనివారం ఆయన హుజురాబాద్ ఎంఈవో కేతిరి వెంకట నరసింహ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ఫీజులు వసూలు చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతూ తల్లిదండ్రుల కష్టాన్ని దోచుకుంటున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అధిక ధరలకు పాఠ్యపుస్తకాలను, నోటు పుస్తకాలను అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్వి నాయకులు పాల్గొన్నారు.

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో....**

పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు అధిక ధరలకు అమ్ముతున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎంఆర్సీ లో వినతి పత్రం అందజేశారు. అధిక ఫీజులను తీసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి దొమ్మాటి వేణుగోపాల్, రోహిత్, అనూప్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు బ్రెస్ట్ స్క్రీనింగ్ క్యాంపు ఏర్పాటు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేసే 45 సంవత్సరాల వయస్సు పైబడిన సింగరేణి మహిళా ఉద్యోగులు మరియు అర్హత గల ఉద్యోగుల మహిళా కుటుంబ సభ్యుల కోసం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, హైదరాబాద్ వారిచే ఈ నెల 27 వ తేదీన ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు రామగుండం ఏరియా (గోదావరిఖని) హాస్పిటల్ లో బ్రెస్ట్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించబడునని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్క్రీనింగ్ క్యాంపులో పరీక్షలు చేయించదలుచుకున్న మహిళలు ఈ నెల 24 , 25 తేదీలలో సింగరేణి సంస్థ వారి రామగుండం ఏరియా ఆసుపత్రి లో పేర్లు నమోదు చేయించుకోవాలని అన్నారు. నమోదు చేయబడిన వంద మంది మహిళలకు మాత్రమే ఈ స్క్రీనింగ్ క్యాంపు లో పరీక్షలు చేయబడునని, కావున ఇట్టి అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

# అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా మెడికల్ బోర్డు

(మొదటి పేజి తరువాయి)



బోర్డు పై ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. మెడికల్ బోర్డు ప్రక్రియలో అవినీతికి ఎక్కడా ఆస్కారమే ఉండదని, మాయ మాటలతో మోసగిస్తున్న వారు ఎదురైతే వారి వివరాలను సింగరేణి విజిలెన్స్ అధికారులకు 9491144104 నెంబరుకు ఫోన్ చేసి లేదా వాట్సప్ ద్వారానైనా తెలియజేయొచ్చన్నారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లు పూర్తిగా గోప్యంగా ఉంటాయన్నారు. నిజంగా అనారోగ్య సమస్యలు ఉన్న కార్మికులను మెడికల్ బోర్డు తప్పని సరిగా అన్ ఫిట్ చేస్తుందని తెలిపారు. మెడికల్ బోర్డు నిర్వహణతో పాటు సింగరేణి సంస్థ అత్యంత పారదర్శకంగా కొత్త ఉద్యోగాల కోసం నియామక ప్రక్రియ ప్రారంభించిందనీ, ఈ విషయంలో కూడా ఎవరైనా మోసకారులు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మభ్య పెడుతున్న అట్లయితే వారిపై సింగరేణి విజిలెన్స్ శాఖకు ఫిర్యాదు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అత్యంత పారదర్శకంగా సింగరేణి లో ఉద్యోగ నియామక ప్రక్రియ ఉంటుందని, ఎటువంటి రికమండేషన్ లకు, ప్రలోభాలకు అవకాశం ఉండదని ఆయన స్పష్టం చేశారు. సింగరేణి కార్మికులను వంచించే వారిపై కఠిన వైఖరి అవలంబించడం జరుగుతుందని. ఏసీబీ, సీఐడీ విచారణ ద్వారా జైలుకు పంపడం జరుగుతుందన్నారు. గతంలో ఈ విధంగా చేసిన కొందరిపై విచారణ జరుగుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

## ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం జరగకుండా

# జాగ్రత్తలు తీసుకోవాలి

**-ఎంపిపి స్వర్ణలత**



**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం డిజాస్టర్ మేనేజ్మెంట్ పై మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి మెన్నెని స్వర్ణలత మాట్లాడుతూ వర్షాకాలం లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రకృతి వైపరీత్యాలు సంభవించటం కంటే ముందే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి అని చెప్పారు. అధిక వర్షాలు కురిసినప్పుడు లోతట్టు ప్రాంతాలను ముందే గుర్తించి అక్కడ నివసిస్తున్న వారిని రక్షించి వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని వాటన్నింటికీ సిద్దంగా ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా ఎంపిపి స్వర్ణలత గ్రామ పంచాయితి కార్యదర్శుల పని తీరును అభినందించారు. మండలం లోని అన్ని గ్రామాల పంచాయితి కార్యదర్శులు చాలా బాగా పని చేస్తున్నారు అని వారి పని తీరు వల్లనే మండలంలో అభివృద్ధి జరుగుతుంది అని చెప్పారు. కార్యదర్శుల సహకారం తో మండలానికి అవార్డులు రావడం జరిగింది గుర్తు చేశారు. భవిష్యత్తు లో గ్రామ పంచాయితి కార్యదర్శులు మరింత ఉత్సాహంగా పని చెసి గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ముందుండి నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎంపిడివో స్వరూప, వైస్ ఎంపిపి పర్లపల్లిప్రసాద్, ఎంపీటీసీ జగన్ మోహన్ రెడ్డి,మండల వ్యవసాయ అధికారిణి పర్లపల్లి జ్యోతి, మండల వైద్య అధికారిణి పరమేశ్వరి, ఎంపీవో వాసవి,ఎంఈవో అయిత శ్రీనివాస్, ఏఈలు, గ్రామ పంచాయితి ప్రత్యేక అధికారులు,కార్యదర్శులు, అన్ని శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కెమెరామెన్‌కు అండగా నిలిచిన మైత్రి గ్రూప్ ఛైర్మన్

**సూర్య కరీంనగర్ టౌన్**

ఎవరికి ఏ ఆపద వచ్చినా తానున్నానని..ఆపన్న హస్తం అందిస్తున్నారు మైత్రి గ్రూప్ ఛైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి. తాజాగా మైత్రి ఛానల్ కెమెరామెన్ వద్లూరి నరేశ్‌కు ఆయన అండగా నిలిచారు. ఈనెల 1వ తేదీన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రెనె ఆసుపత్రిలో చికిత్స పొందిన నరేశ్‌కు, ఆసుపత్రి బిల్లు చెల్లించి తన ఉదారతను చాటారు కొత్త జయపాల్ రెడ్డి. ఆసుపత్రిలో చికిత్సకు అయిన బిల్లులో సింహ భాగాన్ని చెల్లించి..కుటుంబానికి తానున్నానని భరోసా కల్పించారు.ఈ నెల 1వ తేదీన విధులు ముగించుకుని కరీంనగర్ నుండి బైక్‌పై ఇంటికి వెళ్తున్న క్రమంలో తీగలగుట్టపల్లి వద్ద కెమెరా మెన్ నరేశ్ ప్రమాదానికి గురై తీవ్ర గాయాల



పాలయ్యారు. చికిత్స నిమిత్తం రెనె ఆసుపత్రిలో చేర్పించారు కుటుంబ సభ్యులు. విషయం తెలుసుకున్న మైత్రి యాజమాన్యం ఆసుపత్రిలో నరేశ్‌ను పరామర్శించి కుటుంబానికి ధ్యైర్యాన్ని చ్చింది. తామున్నామని భరోసా కల్పించింది. నిరుపేద కుటుంబం కావడంతో ఆసుపత్రి బిల్లులు చెల్లించలేని పరిస్థితిలో ఉంది నరేశ్ కుటుంబం..మైత్రి గ్రూప్ ఛైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి తానున్నానని ముందుకొ చ్చారు. ఆసుపత్రి బిల్లు చెల్లించేం దుకు సిద్ధపడ్డారు. రెనె ఆసుపత్రి లో నరేశ్ చికిత్సకు మొత్తం నాలుగు లక్షల రూపా యల బిల్లు అయింది. అంతకు ముందు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రూ. లక్ష సమకూర్చారు. మరోవై పు కాంగ్రెస్ నేత మేనేని రోహిత్ రావు రూ. 20 వేలు, టీఎన్‌జీవో నేతలు రూ. 10 వేలు, మరియు కెమెరామెన్లు, ఫొటో గ్రాఫర్లు రూ. 25 వేలు జమ చేసి ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు అందజేశారు. శనివారం నరేశ్ డిశ్చార్జ్ అవుతున్న సందర్భంలో మిగతా రూ. లక్షా 76 వేలా 932 మొత్తాన్ని మైత్రి గ్రూప్ ఛైర్మన్ కొత్త జయపాల్ కట్టారు.

## పీఎం కిసాన్ యోజన రైతులకు వరం

**సూర్య జమ్మికుంట**

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన రైతులకు వరం లాంటిదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఈనెల 18న ప్రధాని మోదీ కిసాన్ సమ్మేళన్ కార్యక్రమం నేపథ్యంలో జమ్మికుంట కె వి కె లో వర్చువల్ గా జరిగే సమావేశ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18న వారణాసిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరవుతున్న కిసాన్ సమ్మేళన్ ప్రోగ్రాం దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో వర్చువల్ గా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయనీ తెలిపారు. కార్యక్రమం జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని, ముఖ్యఅతిథిగా కేంద్ర జల, రైల్వే సహాయక మంత్రి వి సోమన్న హాజరవుతారని తెలిపారు. జమ్మికుంటలో జరగబోయే కార్యక్రమాన్ని రైతులందరూ విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. 17వ విడుత కిసాన్ సమ్మాన్ నిధి యోజన నిధులు విడుదల చేయడం జరిగిందని, అందుకు సంబంధించిన ఫైల్ పైనే ప్రధానమంత్రి మోడీ మొదటి సంతకం చేశారని ఆయన గుర్తు చేశారు. కోట్లాది మంది రైతులకు పెట్టుబడి కోసం ఇబ్బంది పడకుండా కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అందిస్తుందన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సమయం ప్రారంభం కావడంతో రైతులకు పెట్టుబడికి ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇందులో కె వి కె శాస్త్రవేత్తలు వెంకటేశ్వర్లు రావు ప్రభాకర్ అనిల్ ప్రశాంతి జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ జిల్లా కిషన్ మోర్చా మాడుగుల సమ్మిరెడ్డి జమ్మికుంట మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు పల్లపు రవి దొంతల రాజకుమార్ పరిపెల్లి కొండల్ రెడ్డి కైలాసకోటి గణేష్ మోతే స్వామి అప్పం మధు యాదవ్ ఇటుకల స్వరూప భీమిరి కిషన్ రావు మోడం రాజు గిరవని విజేందర్ తదితరులు పాల్గొన్నారు

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల జిల్లా అధ్యక్షునిగా పిట్టల రవీందర్ ఏకగ్రీవ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా మత్స పారిశ్రామిక సహకార సంఘాల ఎన్నికల కొరకు శుక్రవారం రోజున కరీంనగర్ జిల్లా మత్స్యశాఖ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రంలో నామినే షన్ల ప్రక్రియ నిర్వహించగా 11 మంది డైరెక్టర్లకు గాను 11 అప్లికేషన్ రావడంతో 11 మంది డైరెక్టర్లను ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి చెరుకు మనోజ్ కుమార్ తెలిపారు.ఎన్నికైన అధ్యక్షులు ఉపాధ్యక్షులకు,డైరెక్టర్లకు ఎన్నికల అధికారి మనోజ్ కుమార్ నియామక పత్రాలను అందజేశారు.అధ్యక్షులుగా పిట్టల రవీందర్ ముదిరాజ్ (బద్దిపల్లి),ఉపాధ్యక్షులుగా పెసరు కుమారస్వామి ముదిరాజ్ (వెన్నంపల్లి) డైరెక్టర్లుగా మోటం వెంకటేష్ ముదిరాజ్ (వీణవంక),పప్పు సమ్మయ్య ముదిరాజ్ (అన్నారం), గుండ కుమార్ ముదిరాజ్ (గట్టుబుత్కూర్),గొడుగు సమ్మయ్య ముదిరాజ్ (చెల్పూర్),అరిగే ప్రభాకర్ ముదిరాజ్ (ముత్తారం), బోల్ల సుధాకర్ ముదిరాజ్ (జమ్మికుంట),జక్కుల బాబు ముదిరాజ్ (ముదిమాణిక్యం)భాష వేణి శ్రీనివాస్ ముదిరాజ్ (వన్నారం),రేగుల రాజేందర్ ముదిరాజ్ (ఆచంపల్లి) ,అధ్యక్షులు గా ఎన్నికైన పిట్టల రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు డైరెక్టర్లకు, మత్సకారులకు కృతజ్ఞతలు తెలుపుతూ మత్స్యకారుల అభివృద్ధి కొరకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డీఓ విజయ కిరణ్ కర్, మంజుల, అధికారులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ మేయర్ పెళ్లి రొజు వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



డిప్యూటీ మేయర్ బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల స్వరూప రాణి హరిశంకర్ పెళ్లిరోజు సందర్భంగా శనివారం హరి శంకర్ మిత్ర బృందం ఆధ్వర్యం లో,బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ ఆధ్వర్యంలో మీకోసం కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.

## నిర్మించి ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లను వెంటనే పేదలకు పంపిణి చేయాలి

**– కెయంయు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గత ప్రభుత్వ హయంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను వేంటనే పంపిణి చేయాలని బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత కేసీఆర్ ప్రభుత్వ హయంలో పేదలకోసం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను అర్హత కలిగిన దారిద్ర్య రేఖ కు దిగువన ఉన్న పేదలందరికి వెంటనే పంపిణి చేయాల్సిన తక్షణ కర్తవ్యం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పైన ఉందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం మాటలకు మాత్రమే పరిమితం అయ్యిందని కొట్లాది రూపాయల ప్రజా దనంతో నిర్మించిన ఇండ్లు పంపిణి చేయకుండా ఉండడం వల్ల నిరుపయోగంగా ఉండి అసంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారాయని, పోకిరిల చేష్టలతో కిటికీలు దర్వాజలు పూర్తిగా ద్వాంసం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి రాజకీయ జోక్యం లేకుండా పరదర్శకంగా రాష్ట్రంలోని ఇండ్లు ఇండ్ల స్థలాలు లేని నిరుపేద కుటుంబాలకు వేంటనే ఇండ్లు మంజూరు చేయాలని అలాగే గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఇండ్లను వెంటనే పంపిణి చేయాలని సృజన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కేంద్ర హెూం శాఖ కార్యాలయంను సందర్శించిన బీజేపీ అధ్యక్షులు

**–ప్రజలకు రుణపడి ఉండాలని సూచించిన బండి సంజయ్**

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని వివిధ మండలాలకు చెంది న బీజేపీ పార్టీ అధ్యక్షులు శనివా రం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కార్యా లయంను సందర్శించారు.ఈ సందర్భంగా బండి సంజయ్ కు పూల బొకే ఇచ్చి,శాలువాతో సన్మానం చేసారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా గెలిచిన తర్వాత అత్యున్నత భాద్యతాయుతమైన శాఖ ను కేటాయించడం పై కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఓటర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారని మండల అధ్యక్షులు సంజయ్‌తో పేర్కొన్నారు.ఇలాంటి గౌరవాన్ని కల్పించిన పార్టీ జాతీయ నాయకత్వానికి, ప్రధాని మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా,తదితర ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.సంజయ్ ను కలిసిన వారిలో సైదాపూర్, తిమ్మాపూర్, జమ్మికుంట, ఇల్లందకుంట,హుజురాబాద్ పట్టణం, మానకొండూర్,చిగురుమామిడి,కమలాపూర్ మండలాల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి,సుగుర్తి జగదీశ్వరాచారి,జీడీ మల్లేష్, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి,గంగిశెట్టి రాజు,రాపాక ప్రవీణ్,పైడిపల్లి శ్రీనివాస్,కట్కూరి అశోక్ రెడ్డి లతో పాటుగా ఎగ్గెటి హరీష్,కోట శ్రవణ్ రెడ్డి, మల్లారెడ్డి, అక్కతి వాసు ఉన్నారు.

## పసిబిడ్డపై అఘాయిత్యం, హత్య అమానుషం

**– నిందితుడిని కఠినంగా శిక్షించాలి**

**– సమాచార హక్కు రాష్ట్ర అధ్యక్షులు దొగ్గలి శ్రీధర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలో ఆరేండ్ల చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడి, హత్య చేసిన సంఘటన నన్ను తీవ్రంగా కలచివేసిందనీ సమాచార హక్కు రాష్ట్ర అధ్యక్షులు దొగ్గలి శ్రీధర్ అన్నారు. నాగరిక సమాజంలో ఇట్లాంటి దారుణమైన సంఘటనలు మానవత్వానికే సిగ్గుచేటు. పసిబిడ్డల ప్రాణంతీసే ఉన్మాద ఆలోచనలనకు మన సమాజంలో చోటులేదు. ఇంత దారుణానికి పాల్పడిన మానవ మృగాన్ని పోలీసులు అరెస్టు చేశారు. సాధ్యమైనంత వేగంగా దర్యాప్తు పూర్తిచేసి, దుర్మార్గుడికి కఠినమైన శిక్షపడేలా చూడాలని పోలీసు అధికారులను కోరుతున్నాను. చిన్నారి తల్లిదండ్రులను నా సానుభూతి తెలియజేస్తున్నాను అని అన్నారు.ఆ కుటుంబానికి జరిగిన నష్టం పూడ్చలేనిది. వారికి అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉండాలని మనవి చేసుకుంటున్నానని అన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ గెలవాలని మోకాళ్లతో మెట్లు ఎక్కిన బాలుడు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కాంగ్రెస్ నాయకుడు రోళ్ళ సతీష్ కుమారుడు శివరామకృష్ణ అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ గెలువాలని...గెలిస్తే వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో మోకాళ్ళతో మెట్లు ఎక్కుతానే మొక్కడం జరిగింది.మొక్కు ప్రకారం వేములవాడలో మోకాళ్లపై మెట్లు ఎక్కి మొక్కు తీర్చుకున్నాడు.దీనికి గాను కాంగ్రెస్ నాయకులు బాలుడికి శుభాకాంక్షలు తెలియజేసారు.

## చేనేత కార్మికుని ఆత్మహత్య

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కొత్తపల్లి మున్సిపల్ పట్టణంలోని బొల్లబత్తిని వెంకటేశం (63) కొత్తపెల్లి మున్సిపల్ పట్టణానికి చెందిన ఇతను సిరిసిల్లలో చేనేత కార్మికులుగా పనిచేయుచున్నాడు. గత ఆరు నెలల నుండి పనిలేక మనస్తాపం చెంది... కొత్తపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఇతనికి భార్య ఒక కుమారుడు కూతురు ఉన్నారు. ఆర్థిక ఇబ్బందుల వలన మనస్థాపం చెందడం జరిగింది. కుటుంబ పెద్దను కోల్పోవడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది ఆ కుటుంబానికి వెంటనే తగిన న్యాయం చేయాలని ఆర్థికంగా ఆ కుటుంబాన్ని ఆదుకోవడంతోపాటు ఆ కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాల్సిందిగా కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బిసి కులాల ఐక్యవేదిక ఆద్వర్యంలో జరిగే మహాధర్నాకు తరలిన జిల్లా నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు పరిచిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలలు నిర్వహించాలనే ముఖ్య ఉద్దేశంతో హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన మహాధర్నాకు కరీంనగర్ జిల్లా నుండి బిసి కుల సంఘాల నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ ఆద్వర్యంలో నాయకులు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ కామారెడ్డి లో కాంగ్రెస్ పార్టీ చేసిన డిక్లరేషన్ ప్రకారం సమగ్ర బిసి కులాల గణన చేసి బిసి ల వాట ప్రకారం బిసి రిజర్వేషన్ అమలు చేసిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి, బిసి లు ఇకనైనా రాజకీయ పార్టీలు చేసే కుట్రలకు బిలి కాకుండా అన్ని రాజకీయ పార్టీలలో ఉన్న బిసిలు ఐక్యతా కావల్సిన అవసరం ఉంది దానికి పునాదే నేడు జరుగుతున్న పోరాటం అని వారు అన్నారు. తెలంగాణలో బిహార్ మాడల్ ను తెలంగాణ అమలు పరచాలని వారు అన్నారు. దాని సాధనకు ఐక్య ఉద్యమం చెయ్యాలాని వారు అన్నారు. హైదరాబాద్ ప్రయాణం అయినా నాయకులలో సీనియర్ బిసి నాయకులు మేకల చంద్రశేఖర్ యాదవ్, నాగపురం సత్యం యాదవ్, పొన్నం అనీల్ గౌడ్, శ్రీరాముల రమేష్, సుదగోని శ్రావణ్, రమణ, పొలవేణి సంపత్ యాదవ్ తదితరులు ఉన్నారు.



సూర్య
ప్రతి దినపత్రిక
www.suryaa.com

జగిత్యాల

ఆదివారం 16 జూన్ 2024 4


# వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

## -జిల్లా సంక్షేమ అధికారి బి.వాణిశ్రీ

సూర్య జగిత్యాల



వయో వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా సంక్షేమ అధికారి బి.వాణిశ్రీ అన్నారు.శనివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అసోసియేషన్ కార్యాలయంలో 12 వ ప్రపంచ వయోధికులపై వేధింపుల నివారణకు అవగాహన దినోత్సవం సందర్భంగా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ సంక్షేమ చట్టం ,పిలుపు మాస పత్రికలను జిల్లా సంక్షేమ అధికారి వాణిశ్రీ,జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ లు ఆవిష్కరించారు.16 మంది విశిష్ట వయో వృద్ధులను, ఆరుగురు ఉత్తమ కూతుర్లను ,ఆరుగురు ఉత్తమ కుమారులను సన్మానించారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో వయో వృద్ధుల కోసం భవన నిర్మాణం చేస్తున్నట్లు చెప్పారు.డివిజన్ ట్రిబ్యునల్ చైర్మన్,ఆర్డీవో పి.మధు సూదన్ మాట్లాడుతూ వయో వృద్ధులను వేధిస్తే చట్ట ప్రకారము చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులను నిరాదరణకు గురి చేస్తే 3 నెలలకు పైగా జైలు శిక్ష తో పాటు జరిమానా విధించే వీలుంద న్నారు.సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు వయోధికుల చట్టం పై అవగాహన సదస్సులు, కౌన్సిలింగ్ లు నిర్వహిస్తుండడం ను అభినందిం చారు.సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ వయోధికుల కోసం జిల్లా ,డివిజన్ ,మండల కేంద్రాల్లో డే కేర్ సెంటర్ల ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆధ్వర్యంలో వయోధికుల కేసుల పరిష్కారంలో ఆర్డీవోలు మధుసూదన్, ఆనంద్ కుమార్ ,శ్రీనివాస్ లు రాష్ట్రంలో నెంబర్.వన్ గా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా కౌన్సెలింగ్ అధికారి పి.హన్మంత రెడ్డి,కోశాధికారి వెలముల ప్రకాష్ రావుఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్,,సఖి కౌన్సిలర్ శారద,ఐసిఎస్ బ్యాంకు మేనేజర్ ఆలేఖ్య, సీనియర్ జర్నలిస్టు మహేష్, ఉమ్మడి జిల్లా విద్యార్థి జేఏసీ అధ్యక్షుడు దోనూరి భూమా చారి,వివిధ సంఘాల ప్రతినిధులు రాజ్ గోపాల్ చారి,సింగం గంగాధర్, నలువాల హన్మాండ్లు, రామ్ చంద్రం,సింగం భాస్కర్, గంగం జలజ, పద్మ, దేవేంద్రమ్మ, బోబ్బాటి కరుణ,జిల్లా ,డివిజన్,మండలాల సీనియర్ సిటీజేన్స్, పెన్షనర్ల,వివిధ యువజన,మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైభవంగా మురళీకృష్ణ దేవాలయ వార్షికోత్సవ వేడుకలు

సూర్య -కోరుట్ల



కోరుట్ల పట్టణంలోనిమురళీ కృష్ణ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు శనివారం వైభవంగాజరిగాయి .ఈ దేవాలయవార్షికోత్సవ వేడుకలలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింహా రావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆయనకు ఆలయ వేద పండితులు ఆశీర్వాదాలు ఇవ్వడం జరిగింది. వీరి వెంట కోరుట్ల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మీనారాయణ ఎంబేరి నాగభూషణం నాయకులు ఆడేపు మధు ప్రసాద్ , పేరుమండ్ల సత్యనారాయణ గౌడ్, కోరుట్ల కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొంతం రాజం, బి సి జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మైపాలెడ్డి , కోరుట్ల మున్సిపల్ కౌన్సిలర్స్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిఎంఅండ్‌హెచ్‌వోను వెంటనే అరెస్ట్ చేయాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ కు ఎన్ ఏ పి ఎఫ్ ప్రతినిధుల ఫిర్యాదు

సూర్య జగిత్యాల



104 వాహన డ్రైవర్ కొప్పుల రాజ్ కుమార్ మృతికి కారణమైన జగిత్యాల డిఎం అండ్ హెచ్ వో పుప్పాల శ్రీధర్ ను వెంటనే అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నెషనల్ అట్రాసిటీస్ ప్రీవెన్షన్ ఫోర్స్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జగిత్యాల అదనపు కలెక్టర్ రాంబాబుకు వినతి పత్రం అందజేశారు. పుప్పాల శ్రీధర్ పై ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు కాగా ఇప్పటి వరకు అరెస్ట్ చేయడం కాని ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. డి ఎం అండ్ హెచ్ వో వేధింపులకు బలైన కొప్పుల రాజ్ కుమార్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఏ పి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సావెల గంగాధర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మార్వాడి సుదర్శన్, జిల్లా అధ్యక్షులు కాయితీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సాగు చేసే రైతులకే పెట్టుబడి సాయం అందించాలి

### -ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

సూర్య జగిత్యాల



సాగు చేసే రైతులకే పెట్టుబడి సాయం అందించాలని ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాలలోని ఇందిరా భవన్‌లో శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇన్నాళ్లు గుట్టలు, లే అవుట్లకు రైతు బంధు ఇచ్చారన్నారు. సాగు చేసే రైతులకు ఇస్తేనే బాగుంటుందని ప్రభుత్వం 7500 అందిస్తామన్నారు. కేంద్రం రైతులకు ఎకరా 6 వేలు మాత్రమే ఇస్తుందని, లక్షల కొట్లు అంబాని, ఆదానికి దోసిపెట్టి నాలుగు లక్షల కొట్లు ఖర్చు చేస్తే దేశ వ్యాప్తంగా రైతులకు రుణమాఫీ చేయవచ్చని కానీ రైతులకు వ్యతిరేకంగా మోదీ వ్యవహారిస్తు న్నారన్నారు. అందుకే మోదీకి వ్యతిరేకంగా తీర్పు నిచ్చారని, ఇకనైన మోదీ కళ్లు తెరువాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు గిరి నాగభూషణం, బండ శంకర్, దుర్గయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజల నడ్డి విరుస్తున్న ప్రైవేట్ పాఠశాలలు

### ...బీసీ యువజన సంఘం

### అధ్యక్షుడు రమేష్

సూర్య మెట్‌పల్లి



ప్రైవేట్ పాఠశాల లు విద్యార్థుల విద్య అవసరాలను ఆసరాగా చేసుకొని అధిక ఫీజులు వసూలు చేస్తూ పేద ప్రజల నడ్డి విరుస్తున్నాయని అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాల ల పై చర్యలు తీసుకోవాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దోమకొండ రమేష్ అన్నారు. తమ పిల్లలు ఉన్నత చదువులు చదవాలని ఆశిస్తున్న తల్లి తండ్రులకు ప్రైవేట్ పాఠశాల ల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేయడంతో తమ పిల్లలు చదువుకుంటున్నారా...? లేక చదువుకొంటున్నారో అర్థం కావడంలేదని ప్రయివేట్ పాఠశాలలో అధిక ఫీజులు అరికట్టాలని డిమాండ్ చేశారు.

## ఎల్‌వోసి అందజేసిన ఎమ్మెల్యే

సూర్య జగిత్యాల



జగిత్యాల రూరల్ మండలం చల్గల్ గ్రామానికి చెందిన దాసరి నర్సయ్య కు నిమ్స్ లో శస్త్ర చికిత్స నిమిత్తం మంజూరైన 75వేల రూపాయల ఎల్వోసి ని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ శనివారం నర్సయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. యూ రిన్ బ్లాడర్ సంబంధిత వ్యాధితో భాదపడుతుండగా చల్గల్ బి అర్ ఎస్ నాయకులు ఆరోగ్య పరిస్థితి ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఎల్వోసి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యేకి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ మండల జాయింట్ సెక్రటరీ బాలే చందు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని సన్మానించిన బిజెపి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు

సూర్య కథలాపూర్



కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డిని బిజెపి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్ రెడ్డి ఘనంగా సన్మానించారు. శనివారం డిల్లీ లోని ఆయన నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి పూల గుచ్చం అందించి శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన వెంట బిజెపి సీనియర్ నాయకుడు ఎడ్మల వినోద్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## బక్రీద్‌కు ఈద్గా వద్ద పారిశుధ్య పనులు

సూర్య మెట్‌పల్లి



బక్రీద్ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని వెంకట్రావ్ పేట్ ఈద్గా వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ, కమిషనర్ మోహన్ ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది పారిశుధ్య పనులు చేపట్టారు. ఈద్గా పరిసరాలను పరిశుభ్రంగా ఊడ్చి శుభ్రపరిచారు. ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను సామరస్యంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని. చైర్ పర్సన్ సుజాత సత్యనారాయణ, కమిషనర్ మోహన్ లు కోరారు. ఈ కార్యక్రమంలో ముజీబ్, గంగా నర్సయ్య తదితరులు ఉన్నారు.

## శిథిలావస్థలో ఉన్న ఇల్లు ఖాళీ చేయాలి

సూర్య కోరుట్ల టౌన్

హైదరాబాద్ కమిషనర్ అండ్ డైరెక్టర్‌ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకురానున్న వర్షాకాలం దృష్ట్యా శిథిలావస్థలో ఉన్న ఇల్లు, భవనాలు ఖాళీ చేయాలని లేదా మరమ్మత్తులు చేయించు కోవాలని మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాకాలంలో శిథిలావస్థలో ఉన్నటువంటి ఇల్లు కూలి ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఇంటి యజమానులకు సూచించారు.

## జాతీయ ఆరోగ్య మిషన్‌లో ఉద్యోగాలిప్పిస్తామంటే నమ్మకండి

### -ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షుడు

సూర్య జగిత్యాల



జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ కార్యాలయంలో జాతీయ ఆరోగ్య మిషన్ ఆల్ కేటగిరి జిల్లా స్థాయి సమావేశం శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు, జిల్లా నాయకురాలు వెన్న మహేష్, బాలే పద్మ మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య మిషన్ లో పర్మినెంట్ ఉద్యోగాలు ఇప్పిస్తామని దాదాపు లక్ష రూపాయల వరకు తీసుకుంటున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని నమ్మవద్దని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం హెచ్చరించింది. ఏఐటియుసి అనుబంధ సంఘం ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎటువంటి డబ్బులు తీసుకోవడం లేదు ఇలా జరుగుతున్న ప్రచారాన్ని ఏఐటియుసి పూర్తిస్థాయిలో కండిస్తుందన్నారు. ఇలా ప్రచారం చేస్తున్న వారిపై అలాగే ఇలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇలాంటి వ్యక్తులు నమ్మవద్దని డబ్బులు ఇచ్చి మోసపోవద్దని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో జ్యోతి,తిరుమలేష్, సంతోష్, చందు, సిపిఐ జిల్లా కార్యదర్శి, అఖిలభారత విద్యార్థి సంఘం నాయకులు అక్రమ్ పాల్గొన్నారు

# బాలికపైన అత్యాచారం, హత్య చేసిన నిందితుని కఠినంగా శిక్షించాలి

**- బాలిక కుటుంబానికి 50లక్షల ఎక్స్ గ్రేషియో చెల్లించాలి**

**- తెలంగాణ ప్రజా ఫ్రంట్, పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య డిమాండ్**

**సూర్య-పెద్దపల్లి టౌన్**

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి వద్ద రైస్ మిల్ లో బాలిక పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుణ్ణి కఠినంగా శిక్షించాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్, పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య ప్రభుత్వాన్ని కోరారు.. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లులలో తక్కువ వేతనాలకు ఇతర రాష్ట్రాల్లో ఉండే కార్మికులను తీసుకొచ్చి ఏలాంటి నిబంధనలు పాటించకుండా రైస్ మిల్ యాజమాన్యాలు దోపిడీకి పాల్పడుతున్నాయన్నారు. మిల్లులల్లో ఏం జరిగినా మామూళ్ళ మత్తులో పడి అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవడం లేదని అన్నారు.



పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఇటిక బట్టీలలో, భవన నిర్మాణ రంగాలలో పని చేస్తున్న కార్మికులపై పని స్థలాల లో భౌతిక దాడులు, హత్యలు, అత్యాచారాలు జరిగిన రెవిన్యూ శాఖ , కార్మిక శాఖ పోలీసు యంత్రాంగం కఠినమైన చర్యలు తీసుకోకపోవడంతో నేరస్థులకు భయం లేకుండా పోతుందన్నారు.ఇతర రాష్ట్రలా నుండి కార్మికులను తీసుకువచ్చినప్పుడు వారికి సంబంధించిన వివరాలు అధికారుల వద్ద, సిబ్బంది వద్ద లేకపోవడం కూడా ఇలాంటి ఘటనలు ఎన్నో జరుగుతున్నాయన్నారు. యాజమాన్యాల పైన నిందితులపైన వెంటనే కేసులు పెట్టి ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు .పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి రైస్ మిల్ లో బాలికను అత్యాచారం చేసి , హత్య చేసిన నిందితుణ్ణి ఫోక్సో చట్టం ప్రకారం శిక్షించి వారి కుటుంబానికి 50లక్షల ఎక్స్ గ్రేషియో చెల్లించాలని, ఘటన జరిగిన రైస్ మిల్లు యాజమాన్యా%శీ% పైన కూడా చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ గాండ్ల మల్లేశం పాల్గొన్నారు.

## శ్రీ మహానంది అవార్డు అందుకున్న మంథని మండల వాసి దాసరి ధర్మేందర్

**సూర్య మంథని**



శ్రీ మహానంది అవార్డును మంథని మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ మ్యారేజ్ బ్యూరో నిర్వాహకులు, తెలంగాణ ఆల్ మ్యారేజ్ బ్యూరోస్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు దాసరి ధర్మేందర్ అందుకున్నారు. శనివా రం హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వాహకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. మ్యారేజ్ బ్యూరో ద్వారా విశేషమైన సేవ అందించినందుకుగాను ఈఅవార్డు వరించి నట్లు ఆయన తెలిపారు. గత 24 సంవత్సరాలుగా మ్యారేజ్ బ్యూరో నిర్వహి స్తు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు దాసరి ధర్మేందర్ నిర్వహించారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన దాసరి ధర్మేందర్ శ్రీ మహానంది అవార్డు గెలుచుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ఆల్ మ్యారేజ్ బ్యూరోస్ అసోసియేషన్ స్థాపించి, మ్యారేజ్ బ్యూరో నిర్వాహకులను ఏకం చేస్తు నిరుపేదలకు వికాలాంగులకు ఉచితంగా పెళ్లి సంబంధాలు కుదుర్చుతు పలువురి మన్ననలు ధర్మేందర్ పొందుతున్నాడు.

## ఐటీ శాఖ మంత్రి చొరవతో తెలంగాణలో పెట్టుబడులు రావడం శుభ సూచికం

**- జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గోటికారి కిషన్ జి**

**సూర్య మంథని**



తెలంగాణ ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రోత్సాహంతో తెలంగాణకు విదేశాల నుండి పెట్టుబడులు రావడం శుభ సూచికమని కాంగ్రెస్ జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గోటీకారి కిషన్ జి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో మంథని నియోజకవర్గంలో రాబోయే కాలంలో కోకోకోలా కంపెనీ రూ. 700 ల కోట్లతో పెట్టుబడులు పెట్టడానికి సంసిద్ధంగా ఉన్నారని, ఇది హర్షించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. మంథని నియోజకవర్గంలో నిరుద్యోగ నిర్మూలన లక్ష్యంగా మంత్రి శ్రీధర్ బాబు పెట్టుబడులు తీసుకురావడం గొప్ప విషయమని ఆయన తెలిపారు. అభివృద్ధి చేసే మంత్రి శ్రీధర్ బాబుకు ప్రజల సంపూర్ణ సహకారం ఉండాలని ఆయన కోరుతూ ఆయనకు నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో మెగా ఆన్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్..

**సూర్య పెద్దపల్లి రూరల్**



బిటెక్, ఎంబీఏ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో కంపెనీ లను తమ కళాశాలకు కళాశాల చైర్మన్ ఎడవల్లి నవీన్ కుమార్ డైరెక్టర్ ఎడవల్లి నవత లు ఆహ్వానించారు. మల్టీ నేషనల్ కంపెనీలు టాటా , ఆక్సెంచర్ , డిలైట్,టెలి పెర్ఫార్మెన్స్ , టీం లీజ్ , ఎల్ అండ్ టి ఫైనాన్స్ లు పాల్గొన్నాయి. గత 25 సంవత్సరాలుగా తమ కళాశాల వినూతనమైన కోర్సులను ప్రవేశ పెడుతూ తమ ప్రత్యేకతను చాటుతుంది అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తొడుపునూరి శ్రీనివాస్ తెలిపారు.కళాశాల డైరెక్టర్ అడవల్లి నవత మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రతి సంవత్సరం తమ చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులు తమ కళాశాలలో క్యాంపస్ ప్లేస్మెంట్స్ ద్వారా ఉద్యోగాలను పొందుతున్నట్టు తెలిపారు.ఈ సంవత్సరం తమ కళాశాలలో బీటెక్ ఇంజనీరింగ్ లో నూతన కోర్సులు బయోటెక్నాలజీ ఫార్మాక్యూటికల్ ఇంజనీరింగ్ లను ప్రవేశపెడుతున్నట్టు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తెలిపారు. క్యాంపస్ ప్లేస్మెంట్స్ లో సుమారు 215 మంది విద్యార్థులు పాల్గొనగా 57 మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభించినట్టు తెలిపారు.ఈరోజు జరిగిన క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ లో కళాశాల డైరెక్టర్ ప్రిన్సిపాల్ తో పాటు విభాగాధిపతులు .ఉపేందర్ బూర్ల శ్రీనివాస్ జయంత్ రెడ్డి సదానందం సంతోష్ అంబిక వినోద పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులు, సదుపాయాల కల్పనకు నిత్యం పోరాటం

**-కార్మిక నాయకుడు కౌశిక హరి**

**సూర్య గోదావరిఖని**



ఇక్కడి బసంత్ నగర్ లోని కేశోరామ్ సిమెంట్ కర్మాగారంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల హక్కులు, సదుపాయాల కల్పనకు నిత్యం పోరాటాలు చేసి సాధించిన చరిత్ర తనదని, కార్మికులతో మమేకమై తన జీవన ప్రయాణం కొనసాగుతోందని కార్మిక నాయకుడు కౌశిక్ హరి అన్నారు. ఈ మేరకు శనివారం కాంటాక్ట్ కార్మిక సంఘం ఎన్నికల్లో భాగంగా కర్మాగారం నిర్వహించిన గేట్ మీటింగ్ లో ఆయన పాల్గొని మాట్లాడారు. 20 ఏళ్ల క్రితం కార్మిక సంఘం నాయకుడిగా బసంత్ నగర్ లో తాను అడుగుపెట్టిన నాటి నుండి ఇప్పటివరకు కార్మికులు ఆదరించిన తీరును మరచిపోనని, కార్మికుల కోసం ఎన్నో హక్కులు, గ్రేడ్లు బోనస్ లు ఇప్పించి కార్మిక సమస్యలపై యజమాన్యంతో నిరంతరం పోరాడిన రోజులను ఆయన గుర్తు చేశారు. ఇటీవల గెలిచిన నాయకులు కార్మికులకు న్యాయం చేయకపోగా ఎన్నో సమస్యలు సృష్టించి కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేశోరాం సిమెంట్ కంపెనీలో ఎంతో మందికి కొత్త ఉద్యోగాలు కల్పించి సీనియర్లకు పర్మినెంట్ హోదా కల్పించి జీతాలు పెంచిన ఘనత తమదేనని ఇప్పుడు కూడా తనను గెలిపిస్తే మరిన్ని హక్కులు సాధించడమే కాకుండా సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తమ ప్యానల్ నుండి ప్రధాన కార్యదర్శిగా పోటీ చేస్తున్న మాదాసు శ్రీనివాస్ మోటార్ సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కౌశిక హరి కార్మికులను కోరారు.

## మంథని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశం

**సూర్య మంథని**



మంథని మున్సిపల్ కార్యాలయంలో శనివారం రోజు మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమ సురేష్ రెడ్డి అధ్యక్షతన వార్డు ఆఫీసర్లు మరియు మెప్మ అర్పిస్ తో ప్రత్యేక సమావేశాన్ని మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రధాన అంశాలుగా,.తేదీ : 20-06-2024 మరియు 21-06-2024 రోజున నిర్వహించే నులిపురుగుల నివారణకు టాబ్లెట్స్ పంపిణీ, ఇట్టి కార్యక్రమములో హెల్త్ డిపార్ట్మెంట్ వారితో కలిసి 19 సంవత్సరము లోపు పిల్లలకు టాబ్లెట్స్ వేసుకునే విధంగా చూడాలని,వర్షా కాలం దృష్య లోతట్టు ప్రాంతాలను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయుట గురించి, వర్షాకాలం లో ప్రభలించే డెంగ్యూ మలేరియా లాంటి వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోనే విధముగా అవగాహన కల్పించాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

**-ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి**

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి డిమాండ్**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మండల విద్యాశాఖ అధికారి కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలసాని లెనిన్ మాట్లాడుతూ పెద్దపల్లి మండల వ్యాప్తంగా ప్రభుత పాఠశాలలు అనేక రకమైన సమస్యలతో నడుస్తున్నాయి ఫీజులు చెల్లించలేని పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించాలంటే కనీస మౌలిక సదుపాయాలు విద్యార్థులకు సరిపడా టీచర్లు గదులు మూత్రశాలలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 25 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయుటకు మెగా డిఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలి అలాగే అటెండర్, స్కావెంజర్ స్లీపర్ వంటి పోస్టులను భర్తీ చేయాలని ఏఐఎస్ఎఫ్ గా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ కల్వల శ్రీకాంత్ స్టాలిన్ ఆర్నకొండ సాయిరామ్ అజాద్ మల్యాల అశ్విన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంధుల పాఠశాలల్లో ప్రవేశాల కొరకు దరఖాస్తుల స్వీకరణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ బి.నర్మద శనివారం తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శాతవాహన యూనివర్సిటీ ఎదురుగా మల్కాపూర్ రోడ్ లో ఉన్న ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం, 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు తెలుగు మీడియంలో విద్య బోధన ఉంటుందని, 6 నుంచి 14 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండి, జిల్లా మెడికల్ బోర్డు చేజారీ చేయబడిన సదరం సర్టిఫికెట్ 40 నుంచి 100 శాతం అంధత్వం కలిగిన బాలబాలికలు అర్హులని అన్నారు. జిల్లాలోని అంధ బాలబాలికలను వారి తల్లిదండ్రులు, ఆయా గ్రామాల ఉపాధ్యాయులు, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, స్వచ్ఛంద సంస్థలు కరీంనగర్ లోని ప్రభుత్వ అంధుల పాఠశాలలో చేర్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు.ఎంపికైన అభ్యర్థులకు ఉచిత విద్య, భోజన వసతి అందించడంతో పాటు, ప్రత్యేక సాఫ్ట్ వేర్ తో రూపొందించిన కంప్యూటర్ శిక్షణ, వివిధ కళల్లో శిక్షణ అందించబడుతుందని, మరిన్ని వివరాలకు 9494317315, 9701190124, 7396206959, 9440338424 ఫోన్ నెంబర్ లను సంప్రదించాలని కరీంనగర్ ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

# విద్యారంగ మౌళిక సమస్యల పరిష్కారానికి కృషి

## -ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ఉన్న విద్యారంగ మౌళిక సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ స్థాయి విద్యా శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పాఠశాలల సమస్యలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో ఉన్న పాఠశాలల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. పాఠశాలల సమస్యలను తన దృష్టికి నేరుగా తీసుకొని రావచ్చని, మీలో ఒకడిగా ఆ సమస్యను తెలుసుకొని పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. ఇంతే కాకుండా నియోజకవర్గంలో మంచి ఫలితాలు వచ్చే విధంగా మరింత కృషి చేయాలని ఆయన ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. గత విద్యా సంవత్సరంలో 93 శాతం ఫలితాలు సాధించిన వారు ఈ విద్యా సంవత్సరంలో వందకు వంద ఉత్తీర్ణులయ్యే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆయా ప్రధానోపాధ్యాయులకు వచ్చే వారంలో ఘనంగా సన్మానం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. దీనివల్ల ఇతర పాఠశాలల పిల్లలు, ఉపాధ్యాయులు స్ఫూర్తి పొందుతారని అన్నారు. ప్రస్తుతం ప్రారంభమైన విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు రావడానికి ఇది మార్గదర్శకంగా మారుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జడ్పిటిసి చైర్ పర్సన్ కనుమల్ల విజయ, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, చైర్మన్ రాజేశ్వరరావు, ఎంపీపీ ఇరుమల్ల రాణి, జెడ్పిటిసి సభ్యుడు పడిదం బక్కా రెడ్డి, ఎంఈఓ లు కేతరి వెంకట నరసింహారెడ్డి, విడపు శ్రీనివాస్, రామ్ కిషన్ రాజు, మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య, ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య డిఫెన్స్..స్పోర్ట్ అకాడమిలో అగ్ని వీరులకు ఘన సన్మానం

**సూర్య తిమ్మాపూర్**



స్థానిక శ్రీచైతన్య డిఫెన్స్, స్పోర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో 2013లో జరిగిన ఆర్మీ ర్యాలిలో శ్రీ చైతన్య డిఫెన్స్, స్పోర్ట్స్ అకాడమిలోని విద్యార్థులు అగ్ని వీరులుగా ఎంపిక కావడం జరిగింది. ఎంపికైన అభ్యర్థులు వారియొక్క రెజిమెంట్ లో బేసిక్ ట్రైనింగ్ దిగ్విజయంగా పూర్తి చేసుకోవడం జరిగింది. అగ్ని వీరులుగా ఎంపికైన జవాన్లకు శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మెన్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి సేవ



చేసే అదృష్టం మా విద్యార్థులకురావడం చాలా సంతోషకరమైన విషయం... ఎంపికైన అభ్యర్థులు మరింతగా రాణించి వారి యొక్క ఉద్యోగంలో ఉన్నత శిఖరాలను అదిరోహించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్JMR, AGM శ్రీనివాస్, డిఫెన్స్, స్పోర్ట్స్ అకాడమి ప్రిన్సిపల్ పల్లె శ్యాం సుందర్ రెడ్డి, P.D మహిపాల్ రెడ్డి, NCC ఇన్స్పక్టర్ అశోక్,అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలోని స్పందన అనాధాశ్రమంలో ధైర్యం, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పుట్టిన రోజు సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ సజ్జు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, కేక్ కటింగ్,స్వీట్లు, పండ్లు, చాక్లెట్లు , బిస్కెట్లు పంపిణీ చేశారు.ఆయన ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని కోరుకున్నారు ఉపముఖ్యమంత్రి కాకుండా ఇంకా ఉన్నత స్థాయి పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెపు సారంగపాణి, టౌన్ ప్రెసిడెంట్ సుంకరి రమేష్, ఎండి రంజాన్, యాట్ల అశోక్, దొడ్డే నవీన్, సతీష్ రెడ్డి, అశోక్, సంపత్, ఉడుత వెంకటేష్, మహేష్ ,అంజిరెడ్డి, అఫ్రోజ్, రోమాల రాజు కుమార్, మైస సురేష్, ఫయాజ్, సల్లు బాబా, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి స్కాలర్ షిప్‌కు ఎంపికైన అభినివేష్

**సూర్య చొప్పదండి**



జాతీయ స్థాయిలో నిర్వహించిన నీమ్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ కు కాట్నపెల్లి జడ్పి హై స్కూల్ విద్యార్థి కడారి అభినివేష్ ఎంపికయ్యాడు. కాట్నపెల్లి జడ్పి హై స్కూల్ లో అభినివేష్ 8 వ తరగతి చదువుతున్నాడు. ఈ స్కాలర్ షిప్ ద్వారా 8 వ తరగతి నుండి ఇంటర్ మీడియట్ వరకు 5 సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయల చొప్పున పొందుతాడు అని ప్రధానోపాధ్యాయులు పి. మోహన్ తెలిపారు.ఈ సందర్బంగా హెచ్ ఎం మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలో చదివితే నాణ్యమైన విద్య తో పాటు స్కాలర్ షిప్ లు పొందుతారని అన్నారు. అభినివేష్ తో పాటు తండ్రి అజయ్ ని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ ఓరుగంటి నర్మద,మాజీ ఉప సర్పంచ్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పుష్ప గుచ్ఛమ్ ఇచ్చి సత్కరించారు.స్కాలర్ షిప్ రావడానికి కృషి చేసిన హెచ్ ఎం మోహన్, ఉపాధ్యాయులను అభినందించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో వీడుకోలు కార్యక్రమం

**సూర్య తిమ్మాపూర్**



వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారంరోజున ఈఈఈ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు "అలోహ" పేరుతో ఫైనల్ ఇయర్ ఈఈఈ విద్యార్థులకు వీడుకోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన కళాశాల జనరల్ సెక్రటరీ డా. జి. శ్రీనివాస్ రెడ్డి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీడుకోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మూడవ సంవత్సర విద్యార్థులను అభినందించారు. రోజు రోజుకు పెరుగుతున్న విద్యుత్ అవసరాల దృష్య విద్యార్థులు



పునరుత్పాదక శక్తి గూర్చి మరిన్ని పరిశోధనలు చేసి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అలాగే మారుతున్న పరిస్థితులకు అనుగునంగా కమ్యూనికేషన్ స్కిల్ పై విద్యార్థులుప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఉపాధ్యాయని, ఉపాధ్యా యులు, సీనియర్ విద్యార్థుల సలహాలు, సూచలనతో భవిష్యత్తులో ఎద గాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి డా. . శ్రీనివాస్ రెడ్డి, కళాశాల డైరెక్టర్లు విశ్వనాథ్ వినోద్, సి.హెచ్. ప్రకాష్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డా .సి.హెచ్. శ్రీనివాన్, ఈఈఈ విభాగతి పత డా. .కె. చంద్ర మౌళి వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జూన్ 19న జాబ్ మేళా

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు హైదరాబాద్ లోని ఎం.ఎస్.ఎన్. లేబరేటరీస్ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 19న బుధవారం రోజున ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల, పెద్దపల్లి నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు శనివారం తెలిపారు.ఎం.ఎస్. ఎన్ లేబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ లో 70 టెక్నికల్ ట్రైని పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, ఇంటర్ ఎం.పి.సి., బై.పి.సి., ఎం.ఎల్.టి., పి.హెచ్.టి లలో ఒకే 2023-24 సంవత్సరంలో ఉత్తీర్ణులైన వారు అర్హులని, వీరి వయస్సు 20 ఏళ్లు లోపు ఉండాలని తెలిపారు.
ఈ కంపెనీలో చేరిన వారికి వేతనం నెలకు 11 వేలు ఉంటుందని, ఆసక్తి ఉన్నవారు సంబంధిత విద్యార్హత కలిగిన వారు జూన్ 19న ఉదయం 11 గంటల నుంచి ఇంటర్వ్యూ కొరకు సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో వచ్చి తమ పేరు నమెదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9885824326, 8121262441 నందు సంప్రదించాలని తెలిపారు.

## ఐసెట్ ఫలితాలలో కోరుట్ల రామకృష్ణవిద్యార్థి ప్రతిభ

**సూర్య -కోరుట్ల**

శుక్రవారంసాయంత్రం విడుదల చేసిన తెలంగాణ ఐసెట్ 2024 ఫలితాలలో కోరుట్ల రామకృష్ణ డిగ్రీ ,పీజీ కళాశాలకు చెందిన విద్యార్థిని వల్లెం మాధురి రాష్ట్రస్థాయిలో 740 ర్యాంకు సాధించింది .ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం మాధురిని ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్లు గాడిపెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్,అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## డగ్ ఇన్స్పెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కెమిస్ట్,డ్రగ్గిస్ట్ సభ్యులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా(డిఐ) డ్రగ్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన పి. శ్రావణ్ కుమార్ ను శనివారం జిల్లాలోని కెమిస్ట్, డ్రగ్గిస్ట్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వినోద్ కుమార్, కార్యదర్శి రాజేందర్, కోశాధికారి సతీష్, ఉపాధ్యక్షులు బొద్దుల జగదీశ్వర్, రామగిరి మండల తరపున అధ్యక్షుడు బాపు సూచన మేరకు కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి చింతం కిరణ్, సీనియర్ సభ్యులు, మిగతా మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసి ఉన్న ఇండ్లల్లో చోరీ

**సూర్య మల్యాల**



మల్యాల మండలం తాటిపల్లి గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున తాళం వేసిన ఉన్న రెండు ఇండ్లలో చోరీ జరిగింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాటిపల్లి గ్రామానికి చెందిన సిరిమల్లరాజలక్ష్మి గురువారం ఉదయం ఇంటికి తాళం వేసి అమ్మగారింటికి ముత్యంపేటకు వెళ్లగా శనివారం ఉదయం రాజలక్ష్మి ఇంటికి వచ్చి చూడగా తాళం వేసిన ఉన్న ఇంట్లో ప్రవేశించిన దుండగులు బీరువా పగలగొట్టి మూడున్నర తులాల బంగారం తో పాటు రూ..7000 చోరికి పాల్పడ్డారు అదే గామానికి చెందిన దాసరి లక్ష్మీనారాయణ ఇంట్లో కిరాయి ఉంటున్న పిల్లి తిరుపతి తులం బంగారం 11 తులాల వెండి తో పాటు 70000 వేల రూపాయలుచోరీ గురయ్యాయి గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగాఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై అబ్దుల్ రహీం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు కాగా గత మూడు నెలల క్రితం అదే గ్రామంలోతాళం వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్నారని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.

# ఖాతాదారులకు కనీస డిపాజిట్‌తోనే భీమా సౌకర్యం అభినందనీయం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- మృతుని కుటుంబానికి రూ.1 లక్ష ప్రమాదభీమా చెక్కు అందజేత**

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని "ది గాయత్రి కో-ఆపరేట వ్ అర్బన్ బ్యాంకు" వేములవాడ శాఖలో ప్రమాదవశాత్తు మరణిం చిన గాయత్రి బ్యాంకు ఖాతాదారుడైన చింతలత నం రాజలింగం కుటుంబ సభ్యులకు రూ.1 లక్ష విలువగల చెక్కును శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,ఎ.జి. ఎమ్.సి.హెచ్. వంశీ కృష్ణ, బ్రాంచి మేనేజర్ జి. గజేంద్ర చేతుల మీదుగా అందజేశారు. ఈ సం ద ర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఖాతాదారు లకు కనీస డిపాజిట్ తోనే ఇన్సూరె న్స్ సౌకర్యం కల్పిస్తూ పేద,మధ్య తరగతి



వినియోగదారులకు ప్రమాద భీమా కల్పిస్తూ వారికి అండగా ఉండడం అభినందనీయమని అన్నారు. ఏ.టి.ఎం. లలో నగదు అన్ని వేళలా అందుబాటులో ఉంచడం ద్వారా వేములవాడ, పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీరుస్తుందని, ఇపుడు బ్యాంకింగ్ కరెస్పాం డెంట్లను నియమించి బ్యాంకింగ్ సేవలను అందించడం ద్వారా వేములవాడ,పరిసర గ్రామ ప్రజలకు మరింత చేరువయ్యారని అన్నారు.అనంతరం ఎ.జి.ఎమ్. వంశీ కృష్ణ, బ్రాంచి మేనేజర్ జి. గజేంద్ర మాట్లాడుతూ వినియోగదారులకు మైక్రో ఏటీఎం,ఏప్స్ సేవల ద్వారా వినియోగదారులకు చెల్లింపులు చేయడం జరుగుతుంది.ఏప్స్ ద్వారానే ఖాతా ఓపెన్ చేయడం జరుగుతుందని,అలాగే తక్కువ వడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రాముకు అత్యధికంగా రూ. 5,000 తో ఋణాలను అందిస్తున్నామన్నా రు. వేములవాడ, పరిసర గ్రామాలలో 20 బ్యాంకింగ్ కరెస్పాండెంట్లను నియమించామ ని,తద్వారా పెన్షనర్లు,ఇతర ఖాతాదారులు ఇట్టి బ్యాంకింగ్ కరెస్పాండెంట్ల వద్ద బ్యాంకు లావాదే వీలను నిర్వహించుకోవచ్చని తెలియజేశారు. సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కావలసిన ఫోటో, జిరాక్సును బ్యాంకులోనే ఉచితంగా అందిస్తున్నామని, వినియోగదారులు ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకోవలసిందిగా కోరారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కలెక్టర్‌గా సందీప్ కుమార్ ఝా

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కలెక్టర్ గా సందీప్ కుమార్ ఝా ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగా ణ రాష్ట్ర వ్యాప్తంగా 20 మంది కలెక్టర్లను బదిలీ చేస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వ సిఎస్ శాంతకుమారి ఉత్తర్వులు జారీ చేశారు.ప్ర స్తుత జిల్లా కలెక్టర్ గా కొనసాగుతున్న అనురాగ్ జయంతి కరీంనగర్ కు బదిలీ కాగా, రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కలెక్టర్ గా సందీప్ కుమార్ ఝా ను ప్రభుత్వం నియమించింది.

## వికలాంగ దంపతులపై అభిమానాన్ని చాటుకున్న వికలాంగుడు నరేష్

**- కరీంనగర్ జిల్లా వికలాంగుల జేఏసీ కో-కన్వీనర్ : ఓదెల నరేష్**

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి దర్శనార్థమై హైదరాబాద్‌కు చెందిన గట్టిపల్లి శివాలాల్-చిన్మమ్ వికలాంగ దంపతులు విచ్చేసిన నేపథ్యంలో కరీంనగర్ జిల్లా, గంగాధర మండలంలోని గర్షకుర్తి గ్రామానికి చెందిన కరీంనగర్ జిల్లా, వికలాంగుల జేఏసీ కో-కన్వీనర్ ఓదెల నరేష్ వారిని సాదరంగా ఆహ్వానించి,ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి,దర్శనం చేయించారు.అనంతరం స్వామివారి పట్టువస్త్రాలతో వికలాంగ దంపతులను సన్మానించి, లడ్డూ ప్రసాదాలు అందజేసి, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, రాజన్న కృపా కటాక్షాలు సదా వారిపై ఉండాలని ఆకాంక్షించి, సదరు వికలాంగ దంపతులపై వికలాంగుడు ఓదెల నరేష్ అభిమానాన్ని చాటుకున్నాడు.

## యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి..

**- ప్రథమ ద్వితీయ విజేతలకు బహుమతులు ప్రదానం...**

**సూర్య గంభీరావుపేట**



యువత క్రీడలపై ఆసక్తి పెంచు కోవాలని క్రీడలతో స్నేహ సంబంధా లు మెరుగుపడతాయని సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ లు అన్నారు.గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. టోర్నమెంట్ లో సముద్ర లింగాపూర్ గ్రామంలోని 4జట్లు తలపడగా ప్రథమ బహుమతి వారియర్ గ్రూపు రూ.500ద్వితీయ బహుమతి సూపర్ కింగ్ రూ.3000 అందజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కమ్మరి రాజారాం పాక్స్ వైస్ చెర్మన్ రామాంజనేయులు ఎర్ర కిషన్ గౌడ్ బొల్లి మహేష్ యాదవ్ తది తరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని సన్మానించిన రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు సన్మానించారు. జిల్లాలో అధికంగా 676 యూనిట్ల రక్త దానం చేసి ప్రథమ స్థానం లో నిలిచిన రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖకు ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.2023 సంవత్సరంలో జిలాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంప్ లో అతిధికంగా 676 యూనిట్ల రక్తం రక్తదాతల నుండి అందింది. మెగా రక్తదాన క్యాంపు నిర్వహించి తలసేమియా, సికిల్ సెల్, రక్తహీనతతో బాధపడె వారే కాకుండా ప్రాణాపాయ స్థితి లో ఉన్న వారిని ఆదుకునేందుకు రక్తదానం చేసిన జిల్లా పోలీసు శాఖ తరపున ఎస్పీ అఖిల్ మహాజన్ ను రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కలిసి శాలువాతో సత్కరించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ 20వ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రముఖులను, రక్తదాతలను సొసైటీ తరపున సన్మానిస్తున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు ప్రయాకర్ రావు వేణు కుమార్, జిల్లా కోశాధికారి బుడిమె శివప్రసాద్, ఈసీ మెంబర్ సంగీతం శ్రీనివాస్,సభ్యులు ఇరుకుల్ల భాస్కర్ పాలుగొన్నారు.

## శ్రీరంగం శ్రీనివాసులకు ఘన నివాళులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఈ దశాబ్దం నాది అని ప్రకటించు కున్న దమ్మున్న కవి శ్రీశ్రీ తన కవిత లతో ఉద్యమానికి ఊపిరి పోసిన కవి శ్రీశ్రీ... శ్రీరంగం శ్రీనివాసుల వర్ధంతి వేడుకలను సిరిసిల్ల సాహితీ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తన కలంతో కార్మిక లోకాన్ని కదం తొక్కించిన శ్రీ శ్రీ వర్ధంతి వేడుకలను సిరిసిల్ల సాహితి సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.శ్రీశ్రీ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల సాహితి సమితి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జనపాల శంకరయ్య,వెంగళ లక్ష్మణ్ లు మాట్లాడుతూ 20 శతాబ్దాన్ని శాసించిన మహాకవి శ్రీశ్రీ అన్నారు.శ్రీశ్రీ రచించిన అనేక గ్రంథాలలో మహాప్రస్థానం దేశ ప్రాచుర్యాన్ని సంతరించుకుంది.ఆయన రచనలు ఉద్యమ స్ఫూర్తిని కలిగిస్తూ కార్మికలోకాన్ని కదం తొక్కేలా చేశాయన్నారు.కవిగా,సినీ గేయ రచయితగా,పత్రిక ఎడిటర్ గా పనిచేసే అందరి మన్నలను అందుకున్న గొప్ప కవి శ్రీరంగం శ్రీనివాసులని అన్నారు.సహ అధ్యక్షులు కోడం నారాయణ, ఉపాధ్యక్షులు బూర దేవానందం,అంకారపు రవి,ఆడేపు లక్ష్మణ్,దొంత దేవదాసు,గణేష్ లు పాల్గొని కవిత గానం చేశారు.

## జర్నలిస్ట్ సంతోష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ ఆది

**సూర్య, వేములవాడ**



టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షులు దండి సంతో ష్ కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరిం చుకొని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శనివారం తన నివాసంలో ఆత్మీయంగా శాలువా కప్పి సత్కరించి,జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## బోరు డ్రిల్లింగ్ పాయింట్‌కు భూమి పూజ

**సూర్య తంగళ్లపల్లి**



మల్లాపూర్ గ్రామంలో జెడ్పి నిధుల నుండి మంజూరు అయిన బోరు డ్రిల్లింగ్ పాయింట్ కు భూమి పూజ చేసి ప్రారంభించిన జడ్పిటిసి పూర్మానీ మంజుల లింగారెడ్డి, వీరి వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్,జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి,వైద్య శివప్రసాద్,జిల్లా కార్యదర్శి సత్తు శ్రీనివాస్ రెడ్డి,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మునిగేలా రాజు, సిరిసిల్ల నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు చుక్క శేఖర్, జిల్లా కాంగ్రెస్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు గుగ్గిళ్ళ భరత్,మహిళా మండల అధ్యక్షురాలు హరిక,మాజీ ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు పెద్దురు తిరుపతి,యూత్ మండల అధ్యక్షుడు ఎగుర్ల ప్రశాంత్,మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బోరు మోటర్‌ను ప్రారంభించిన జడ్పిటిసి

**సూర్య తంగళ్లపల్లి**



గోపాలరావు పల్లె గ్రామంలో స్పెష ల్ డెవలప్మెంట్ ఫండ్ నిధులతో యాదవ సంక్షేమ సంఘానికి బోర్ మోటార్ మంజూరు చేయించి ప్రారంభించిన, జడ్పిటిసి పూర్మాణి మంజుల రామలింగారెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జె ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, వైద్య శివ ప్రసాద్, తంగళ్ళపల్లి మాజీ ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి, మిరాల శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మునిగల రాజు, యాదవ సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వగ్రామానికి చేరిన గల్ఫ్ కార్మికుని మృతదేహం

**- విషాదఛాయలో బూరుగుపల్లి**

**సూర్య బోయినిపల్లి**



బోయినపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన గంగిపల్లి తిరుపతి (38) ఈనెల 2 న దుబాయి( సోనాపూర్) లో జరిగిన కారు ఆక్సిడెంట్ లో మృతి చెందాడు. మృతునికి భార్య, కూతురు, కొడుకు ఉన్నాడు. ఈ మేరకు గల్ఫ్ "కార్మికుల రక్షణ సమితి" ప్రత్యేక చొరవతో వారి అధ్వర్యంలో శనివారం ఉదయం సదరు మృతుడు తిరుపతి మృతదే హం స్వగ్రామానికి చేరుకుంది.ఈ నేపథ్యంలో మృతుని శవపేటికను కుటుం బ సభ్యులు తచ్చాడుతూ రోదించిన రోధనలు మిన్నంటాయి.అనంతరం కుటుంబ సభ్యులు, వారి బంధువులు,పలువురు గ్రామస్తుల సమక్షంలో దహన సంస్కారాలు నిర్వహించారు.గంగిపల్లి తిరుపతి మృతితో బూరుగుపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## బాల్ రెడ్డిని పరామర్శించిన కేకే మహేందర్ రెడ్డి

**సూర్య ముస్తాబాద్**



నెల రోజుల క్రితం మండల కాంగ్రె స్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి అస్వస్థకు గురై బైపాస్ సర్జరీ కావ డంతో మొన్నటి రోజున ఇంటికి వచ్చిన విషయము తెలుసుకున్న నియోజక వర్గ ఇంఛార్జి కేకే మహేందర్ రెడ్డి వారి స్వగృహానికి వచ్చి పరామర్శించారు. ఎల్ల వేళలా పార్టీ అండగా ఉంటుందని దైర్యము ఇచ్చారు.అలాగే ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాధములో చనిపోయిన కరికే నాంపల్లి కార్యకర్త ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను కలిసి .ఆ కార్యకర్త కుటుంబానికి భరోసాగా వుంటానని అన్నారు.

# ఎమ్మెల్యే ఎమ్మెల్సీ హోదాలో ఉండి అక్రమ కట్టడాలను ప్రోత్సాహిస్తున్నారు

**- ఎంతమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించారు**
**- ఇంటర్నేషనల్ కంపెనీలు ఎందుకు జగిత్యాలకు రావడం లేదు**
**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి**

**సూర్య జగిత్యాల**



ఎమ్మెల్యే ఎమ్మెల్సీ హోదాల్లో ఉన్న డా సంజయ్ కుమార్, జీవన్ రెడ్డి లు అక్రమ కట్టడాలను ప్రోత్స హిస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జి భోగ శ్రావణి విమర్శించారు. జగిత్యాల పట్టణంలోని కమల నిలయంలో శనివారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో 4520 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు సాంక్షన్ అయ్యి నిరుప యోగం గా వుంటే వాటి గురించి పట్టించుకో కుండా కేవలం వారికి కావలసిన వర్గానికి కావా ల్సిన వారి కోసమే ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఇద్దరూ పాకులాడుతున్నారన్నారు. ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు జగిత్యాల కి ఎన్ని కంపెనీలు తీసుకొచ్చారు. ఎంతమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించారు. ఎన్ని ఇంటర్నేషనల్ కంపెనీలు జగిత్యాలకు తీసుకువచ్చారు శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జీవన్ రెడ్డి 4వ వార్డ్ లో ఒక ఇంటి నిర్మాణాన్ని అక్రమ కట్టడం అని కలెక్టర్ కు కంప్లైంట్ ఇచ్చారని, అదే వార్డులో అదే ఇంటి ముందు ఇంకో ఇల్లు కట్టడం జరుగుతుంది. మరి దానిపై మీరు ఎందుకు స్పందించలేదు అని ప్రశ్నించారు. ఒక అక్రమ కట్టడం గురించి ఒక ఎమ్మెల్యే ఒక ఎమ్మెల్సీ స్థాయి వ్యక్తులు ఇలా మాట్లాడడం జగిత్యాల ప్రజలు విడ్డురంగా చుస్తున్నారన్నారు. జీవన్ రెడ్డి మీ ప్రభుత్వం అధికారంలో ఉంది డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల గురించి ఒక్కసారి అన్న సీఎంని అడిగారా రిప్రజెంటేషన్ ఇచ్చారా, 6 గ్యారంటీల అమలు ఏమైంది నియోజకవర్గ సమస్యలపై స్పందించండి అని హితవు పలికారు. 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఉన్న తెలుగు పుస్తకలలో ముందు మాట కేసిఆర్ పేరు వుంది అని వెనక్కు తీసుకోవడం ఏంటి ఆంధ్రప్రదేశ్ లో పాత సీఎం ఫొటో వుంటే అవే పంచండి ప్రభుత్వ సొమ్ము వేస్ట్ చేయకండి అని ఎన్ డి ఏ భాగస్వామ్య సీఎం చంద్రబాబు నాయుడు అన్నారని తెలిపారు. 700 కోట్లతో కో-కో - కోలా కంపెనీ పక్కన ఉన్న పెద్దపెల్లి జిల్లాకు అక్కడ మంత్రి తీసుకువెళ్తే మీరు ఏం చేస్తున్నారు. జగిత్యాల జిల్లా కి అన్ని హంగులు ఉండి ముఖ్యంగా ముడి సరుకు అయిన అతిపెద్ద మ్యాంగో మార్కెట్ జగిత్యాలో ఉంది అదే కంపెనీ జగిత్యాలకు వస్తే సుమారు 2000 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన వారు అవుతారు రైతులకు మేలు చేసిన వారు అవుతారు అన్నారు. జగిత్యాల రూరల్ మండల అధ్యక్షుడు నలువాల తిరుపతి, జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శిలు ఆముదరాజు, సిరికొండ రాజన్న, మాజీ పట్టణ అధ్యక్షులు వీరభత్తిని అనిల్ కుమార్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు కొక్కు గంగాధర్, జగిత్యాల్ పట్టణ ఇన్చార్జ్ మ్యాదరి అశోక్, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు దురిశెట్టి మమత, పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాజేందర్, మల్లేశ్వరి సింగం పద్మ పాల్గొన్నారు

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పెండెం గణేష్

**సూర్య కోరుట్ల**



పార్లమెంటు ఎన్నికలలో ఎంపీగా ఎన్నికై ప్రధాని మోదీ కేంద్ర క్యాబినెట్లోబొగ్గు గనులు మరియు ఖనిజా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులు గంగపురం కిషన్ రెడ్డిని కోరుట్ల మున్సిపల్ కౌన్సిలర్ పెండెం గణేష్ ఢిల్లీలోవారి నివా సంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## గదుల యజమానులను వేధిస్తున్న పాలకవర్గం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మునిసిపల్ కార్యా లయ సమీపంలోని షాపింగ్ కాంప్లెక్స్ గదుల యజమాను లను మున్సిపల్ పాలకవర్గం వేధిస్తున్నారని గదుల యజమా నులు ఆరోపించారు, శనివారం షాపింగ్ కాంప్లెక్స్ గదుల యజమానులు చల్లూరి రఘు చారి, ఎన్ రమేష్ రవీందర్ ప్రదీప్ రామకృష్ణ తదితరులు మాట్లాడుతూ... ఎంతోకాలంగా కాంప్లెక్స్ లోని షట్టర్లలో జీవనోపాధి పొందుతున్న తమను మున్సిపల్ పాలకవర్గం రెగ్యులరైజ్ చేయడానికి డబ్బులు డిమాండ్ చేశారని అన్నారు. డబ్బులు ఇవ్వక పోయినట్లయితే ఓపెన్ టెండర్ పిలుస్తామని అంటున్నారని అన్నారు. పాలకవర్గం చేస్తున్న ఒత్తిడి వల్ల ఆకుల విజయ్ కుమార్ అనే ఒక గది యజమాని మనస్థాపానికి గురై మృతి చెందాడని అన్నారు. ఎంతోకాలంగా జీవనోపాధి కోసం షట్టర్లలో వ్యాపారం చేసుకుంటున్న తమను కాపాడాలని వారు కోరారు.

**క్రమబద్ధీకరించుకోమంటే అసత్య ప్రచారం** :మున్సిపల్ ఆవరణంలో ఎదురుగా ఉన్న షట్టర్ల యజమానులను క్రమబద్ధీ కరణ చేసుకోమని అంటే తమపై బురద చల్లే విధంగా అసత్య ప్రచారం చేస్తున్నారని మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక , పాలకవర్గం అన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన విజయకుమార్ అనే వ్యక్తికి ఈ కాంప్లెక్స్ లో షట్టర్ లేనేలేదని, కానీ కొందరు పాలకవర్గం తనను వేధించిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఆ షటర్లను అసలు యజమానులను క్రమ బద్ధీకరణ చేసుకోమని మాత్రమే పాలకవర్గం తీర్మానం చేసిందని , రెగ్యుల రేషన్ చేసుకోవాలని మాత్రమే చెప్పడం జరిగిందని అన్నారు. ఆ షెటర్ యజమానులు ఎలాంటి టాక్స్ మున్సిపల్ కు చెల్లించడం లేదని, దాన్ని దృష్టిలో ఉంచుకొని టాక్స్ చెల్లింపునకే నోటీసులు పంపడం జరిగింద ని, దీనిని కొందరు వక్రీకరించి వేరే విధంగా ప్రచారం చేస్తున్నారని వారన్నారు.

## నిరంకుశ "ఉపా" చట్టాన్ని రద్దు చేయాలి

**సూర్య, హుజురాబాద్**

అణగారిన వర్గాల కోసం పోరాటం చేస్తున్న ప్రజాస్వామ్యవాదులు, పౌర హక్కుల నాయకులు, సామాజిక వాదులపై ఉపయోగించే నిరంకుశ ఉపా చట్టాన్ని రద్దు చేయాలని జన సాహితీ సంస్థ చైర్మన్ ఆవునూరి సమ్మయ్య అన్నారు. ఆయన శనివారం మాట్లాడుతూ అభివృద్ధికి ఆమడ దూరంలో అట్టడుగున దుర్భర జీవితాలను కొనసాగిస్తున్న ప్రజల పక్షాన నిలబడి రాజ్యాంగ పరిధిలో పోరాడుతున్న పౌరహక్కుల నేతలు, రచయితలు, సామాజిక ఉద్యమకారులపై "ఉపా"చట్టం క్రింద అక్రమ కేసుల్లో అరెస్టులు చేస్తున్నారని అన్నారు. సంవత్సరాల తరబడి జైలు లో బంధిస్తూ, ప్రభుత్వాలు కక్షసాధింపు ధోరణులకు పాల్పడుతున్నాయని, ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించే గొంతులకు అడ్డుకట్ట వేసేందుకే పాలకులు "ఉపా" చట్టాన్ని ఆయుధంగా చేసుకుని రాజ్యాంగం ద్వారా లభించిన అధికారాలను దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. "ఉపా" చట్టం కింద అరెస్టు కాబడి ఏళ్ళ తరబడి అక్రమంగా నిర్బంధించిన వారిపై చేసిన ఆరోపణలను ప్రభుత్వాలు కోర్టుల్లో నిరూపించలేకపోతున్నాయి. కానీ 14 ఏళ్ల క్రితం నాటి అంశాన్ని ఇప్పుడు తిరగదోడి ప్రముఖ రచయిత్రి అరుంధతి రాయ్, కాశ్మీర్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ న్యాయశాస్త్ర ప్రొఫెసర్ షౌకత్ హుస్సేన్ లతో పాటు మరికొందరి పై "ఉపా"చట్ట కింద కేసు నమోదు చేసేందుకు అనుమతినివ్వడం అ ప్రజాస్వామికం, అన్యాయం అని అన్నారు. దేశంలోని ప్రజాస్వామికవాదులను, రచయితలను, మేధావులను, హక్కుల కార్యకర్తలను, ప్రగతిశీల విద్యార్థులను భయబ్రాంతులకు గురిచేసేందుకు పాలకులు దుర్వినియోగపరుస్తున్న"ఉపా" చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన అన్నారు.

## జగిత్యాల కలెక్టర్‌గా సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కలెక్టర్గా పనిచేస్తున్న షేక్ యాస్మి న్ భాష బదిలీ అయ్యారు. శనివారం రాష్ట్రంలోని పలు వురు జిల్లా కలెక్టర్ల బదిలీలు జరిగాయి. జగిత్యాల జిల్లా నూతన కలెక్టర్ ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న సత్యప్రసాద్ పదోన్నతి పై జగిత్యాలకు బదిలీ అయ్యారు.

## మృతురాలి కుటుంబానికి చేయూత

**సూర్య జూలపల్లి**

నిరుపేద పద్మశాలి కుటుంబానికి చెందిన కొండ అనసూయ, ఇటీవల మృతి చెందడంతో పెద్దపెల్లి జిల్లా పద్మశాలి సేవా సంఘం అడ్ హక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యం,?2వేల నగదు అందించారు. శనివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా పద్మశాలి అడ్ హక్ కమిటీ ఆధ్వర్యంలో నిరుపేదలు ఎవరైనా పద్మశాలి కులస్తులు మృతి చెందిన, నిరుపేద అమ్మాయి వివాహం జరిగిన, అనాథలైన విద్యార్థులు పైచదువులకు ఇబ్బందులు పడితే వారిని గుర్తించి జిల్లా అడ్ హక్ కమిటీ ఆధ్వర్యంలో చేయూతనందించి ప్రోత్సహిస్తామన్నా రు. జిల్లా వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. జిల్లా అడ్ హాక్ కమిటీ సభ్యులు, పెగడ చందు, జూలపల్లి మండల అధ్యక్షులు దేవ సాని లక్ష్మీపతి, యువజన సంఘం అధ్యక్షులు మేరుగు రమేష్, ఉప్పుల తిరుప తి, ,దీకొండ ఆంజనేయులు, పోచ మల్లు, అందె రాజయ్య, బైరి భూమయ్య, వేముల శ్రీనివాస్, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

## అత్యాచారం, హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించండి

**-బిజెపి మహిళా నాయకురాలు సోమారపు లావణ్య**

**సూర్య,గోదావరిఖని**



ముక్కు పచ్చలారని చిన్నారి పై లైంగిక దాడికి పాల్పడి అనంతరం హత్య చేసిన కామాంధున్ని కఠినంగా శిక్షించాలని బిజెపి మహిళా మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సోమరపు లావణ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సభ్య సమాజం తలదించుకునేలా గంజాయి మత్తులో ఓ మానవ మృగం రెచ్చిపోయి కామ క్రీడలు తీర్చుకున్న ఘటన పెద్దపల్లి జిల్లాలో జరగడం దారుణం అని అవేదన చెందారు. ఆరేళ్ల చిన్నారి పై అత్యాచారం చేసి హత్య చేసిన కామందున్ని జనసమూహంలో ఎన్ కౌంటర్ చేసిన తప్పు లేదని అన్నారు. సమాజంలో ఇలాంటి ఆకృత్యాలు జరుగుతుంటే ఆడపిల్లల తల్లిదండ్రులకు కంటి మీద కునుకు లేక భయబ్రాంతులకు గురవుతున్నారని, నిందితులకు కఠినమైన శిక్షలు పడితే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చిన్నారులను, మహిళలను కాపాడుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అత్యాచారం, హత్యకు గురైన ఆ చిన్నారి కుటుంబానికి రైస్ మిల్లు యాజమాన్యంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, మృతురాలి తండ్రికి ఉద్యోగం అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

## పెద్దపల్లి కలెక్టర్‌గా కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఎన్నికలు పూర్తి కావడంతో పరిపాలనపై పూర్తిస్థాయి లో దృష్టి సారించింది సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందుకోసం పాలన యంత్రాం గంలో భారీ బదిలీలకు శ్రీకారం చుట్టింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 20 మంది ఐఏఎస్ అధికారులను శనివారం బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీలలో భాగంగా పెద్దపల్లి కలెక్టర్ గా కోయ శ్రీహర్ష నియమితులయ్యారు. 2018 బ్యాచ్ కు చెందిన ఐఏఎస్ అధికారికోయ శ్రీహర్ష ప్రస్తుతం నారాయణపేట జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తూ పెద్దపల్లికి బదిలీపై వస్తున్నారు. ఇక్కడ కలెక్టర్ గా విధులు నిర్వహించిన ముజామిల్ ఖాన్ ఖమ్మం జిల్లా కలెక్టర్ గా నియమితులయ్యారు. త్వరలోనే మరికొంతమంది ఐఏఎస్ లను బదిలీ చేసే అవకాశాలు ఉన్నాయి. మిగతా ప్రధాన శాఖలైన ఆర్థిక, రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యం, వ్యవసాయం, విద్యుత్తు, పంచాయతీరాజ్ ఇలా అన్ని శాఖల్లో సైతం బదిలీలు చేపట్టేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుంది.

## ఈపీ ఆపరేటర్ 60 పోస్టులకు...1705 దరఖాస్తులు

**-డ్రైవింగ్ టెస్ట్ కు ప్రైవేట్ లారీలతో శిక్షణ ...**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో అంతర్గతంగా ఈపీ ఆపరే టర్ల పోస్టుల భర్తీకి యజమాన్యం సన్నాహాలు ప్రారంభించింది. క్యాటగిరి-4 కింద 60 ఆపరేటర్ పోస్టులకు 1705 మంది ఉద్యోగు లు దరఖాస్తు చేసుకున్నారు. మొదట డ్రైవింగ్ టెస్ట్ నిర్వహిస్తారు. రెండు వైపులా అర్ధ చంద్రాకారంలో 24 బ్యారెల్స్(డ్రమ్ములు) ఏర్పాటు చేసి, ముందుకు, వెనుకకు 10 టైర్ల లారీ బ్యారల్స్ కు తాకకుండా నడిపితే ఈ టెస్ట్ కు పాస్ అయినట్లు ప్రకటిస్తారు. దీనికిగాను 60 మార్కులు కేటాయించారు. ఈనెల 18 నుంచి 21 తేదీ వరకు వివిధ ప్రాంతాల్లో డ్రైవింగ్ టెస్ట్ నిర్వహిస్తారు. ఈనెల 18 నుంచి 21వ తేదీ మధ్య 535 మంది శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో, 18 నుండి 19వ తేదీ వరకు 187 మందికి మందమర్రి సింగరేణి స్టేడియంలో ( బెల్లంపల్లి వారికి), 18 నుంచి 20వ తేదీన 330 మందికి ఆర్జీ -1 జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో, ఈ నెల 18 నుంచి 20 వ తేదీ వరకు 332 మందికి సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియంలో, ఈ నెల 18 నుంచి 19వ తేదీన 158 మందికి ఎల్లందు, మణుగూరు, కొత్తగూడెం వారికి కొత్తగూడెంలో ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో, ఈ నెల 18, 19వ తేదీన 163 మందికి భూపాలపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో డ్రైవింగ్ టెస్ట్ నిర్వహిస్తారు. 30వ తేదీన కొత్తగూడెం ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో తెలుగులో రాత పరీక్ష నిర్వహిస్తారు. దీనికి 25 మార్కులు కేటాయించారు. మైన్స్ నుండి అసెస్మెంట్ రిపోర్ట్ కింద 15 మార్కులు కేటాయించారు. అర్హత సాధించాలంటే వంద మార్కులకు ఓసీలకు 30 శాతం, బీసీలకు 25 శాతం, ఎస్సీ,ఎస్టీలకు 15 శాతం మార్కులు రావాల్సి ఉంటుంది. ఇందులో మెరిట్ సాధించిన వారిని ఎంపిక చేస్తారు . డ్రైవింగ్ టెస్ట్ కు చైర్మన్ గా ఆ ఏరియా ఎస్ ఓ టు జీఎం, సెక్రటరీగా పర్సనల్ హెడ్, మెంబర్ గా ఐఈడీ హెడ్, సబ్జెక్ట్ ఎక్స్పర్ట్స్ గా ఏరియా ఈఅండ్ఎం హెడ్ లు వ్యవహరిస్తారు.

# సీనియర్ సిటీజన్స్ సమాజ మార్గదర్శకులను విస్మరించేవారు శిక్షార్హులే

## -కోరుట్ల ఆర్డీవో ఎన్.ఆనంద్ కుమార్

**సూర్య కోరుట్ల**



సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులని ,వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని,వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని కోరుట్ల ఆర్డీవో ఎన్.ఆనంద్ కుమార్ అన్నారు.శనివారం కోరుట్లలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 12 వ ప్రపంచ వయోధికుల వేధింపుల నివారణ అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్డీవో హాజరై మాట్లాడారు. సీనియర్ సిటీజేన్స్ అసోసి యేషన్ పిలుపు పత్రిక లను విడుదల చేశారు .వయోవృద్ధుల ఫిర్యాదుల కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 14567 ఉందని ,వారిని నిరాద రిస్తున్న,వేధిస్తున్న వారిపై ఫిర్యాదులు చేయవచ్చ న్నారు.వేధింపులకు గురి చేసిన వారికి వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం 3 నెల ల వరకు జైలు శిక్ష తో పాటు జరిమానా విధిం చే వీలుందన్నారు. డివిజన్ సీనియర్ సిటీజన్స్ అధ్యక్షుడు పబ్బా శివా నందం ఆధ్వ ర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు వయోధికులకు సేవలు అందిస్తు న్నారని,ఎవరైనా వయోవృద్ధ తల్లిదం డ్రులు తమ సమస్యల పరిష్కారం కోసం వారు తోడ్పాటు నిస్తారని, గతం లో డివిజన్ లో పరిష్కారం అయి న కేసులను వివరించారు. అనంతరం సీనియర్ సిటీజన్స్ వెంకటేశ్వర్ ,ఆనంద్ ,రాధ ,చిన్న రాజు లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్ మోహన్, ఉపాధ్యక్షులు సైఫోద్దీన్ , నల్ల లక్ష్మీ నారాయణ , చిలుక గంగారాం, అల్లూరి బాపూరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పసి పాపపై అత్యాచారం, హత్య చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి

## -ఐద్వా జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి

**సూర్య కరీంనగర్ టౌన్**




పెద్దపెల్లి జిల్లాలోని కాట్నపల్లి గ్రామంలో ఆరేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసి, హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ లోని స్థానిక కమాన్ చౌరస్తా వద్ద ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి మాట్లాడుతూ తల్లి పక్కలో నిద్రిస్తున్న పాపని ఎత్తుకెళ్లి అత్యాచారం చేసి హత్య చేయడం ఒళ్ళు జలదరించిందని అన్నారు. ఆడది అర్ధరాత్రి ఒంటరిగా నడిచినప్పుడు నిజమైన స్వతంత్రం వచ్చినట్టు అన్నారు, కానీ ఈరోజు పట్ట పగలు కూడా రోడ్ల మీద తిరిగే పరిస్థితి లేదని, తల్లి పక్కలో నుండి కూడా ఎత్తుకెళ్లడం చూస్తే రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంత నీచాతి నీచానికి ఒడిగట్టిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని, సంఘటనలు జరిగినప్పుడే సానుభూతి పర్యటనలు చేసి చేతులు దులుపుకోవడం కాదని, ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా కఠినంగా శిక్షించాలి, ఇంకోసారి ఇలాంటి దుశ్చర్యలు చేయకుండా భయపడే రీతిగా శిక్షలు ఉండాలని అన్నారు. సభ్య సమాజం తలదించుకునేలా ఇలాంటి దుర్ఘటన జరగడం చూస్తుంటే మహిళలకు రక్షణ కరువైందని, పిల్లల్ని ఇంకా ఏ విధంగా పెంచాలని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల డ్రెస్సింగ్ ని చూసే పురుషులు రెచ్చిపోతారు అనే సన్నాసులు అభం శుభం ఎరగని చిన్నారి పైన అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటనపై ఏ విధంగా సమాధానం చెప్తారని ప్రశ్నించారు. నేటి సమాజంలో మహిళల్ని సరుకుగా మార్చి, డబ్బులు దండుకునే కార్పొరేట్ వ్యవస్థ మారాలని, వారికి కొమ్ముకాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రక్షణ గోడగా నిలుస్తూ కఠిన చట్టాలు అమలు చేసినప్పుడే ఇలాంటి దుర్ఘటనలు పునరావృత్తం కావని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వాలు కఠిన శిక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు ద్యవా అన్నపూర్ణ,చేని రోజా,గాలి పెల్లి స్వరూప, భూస్వారపు రజిత, ఉప్పునేటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### ప్రొ"జయశంకర్‌ను అవమానించిన

# అధికారులపై చర్యలు తీసుకోవాలి

## -కొత్తూరి స్వామి

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల పట్టణ బీఆర్ఎస్ పార్టి అద్యక్షులు కొత్తూరి స్వామి సూర్య పత్రికతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంను ప్రొఫెసర్ జయశంకర్ ఫోటో లేకుండా నిర్వహించడం చాలా దారుణం అని అన్నారు. గురువారం జరిగిన కార్ర్యమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మీన్ భాషతో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నప్పటికి దీనిపై ఎమ్మెల్యేతొ పాటు జిల్లా కలెక్టర్ అధికారులు స్పందించక పోవడం బాధాకరం అని చెప్పారు. బడిబాట కార్యక్రమంకు ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టీ ఈ విధంగా అవమానించడం బాధాకరం అనిఅన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ను అవమానిం చడం అంటే తెలంగాణ ఉద్యమకారులను, యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలను అవమానించడమే అవుతుంది అనిఅన్నారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై తగిన చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. లేకపోతే రానున్న రోజులలో తెలంగాణ ఉద్యమకారులు,మేదావులు, ప్రజలతో కలిసి నిరసనలు తెలియజ స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జగిత్యాల జిల్లా కలెక్టర్ లు వెంటనే స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒక వేల చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ లు స్పందించకుంటే మీరు కూడా ప్రొఫెసర్ జయశంకర్ ను తెలంగాణ ఉద్యమకారులను,తెలంగాణ రాష్ట్ర ప్రజలను, మెదావులను అవమనుంచినట్టుగా భావించాల్సి వస్తుంది అని అన్నారు.ఇప్పటికైనా స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధి కారులపై చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. లేకపోతే రానున్న రోజులలో నిరసనలు తెలియజేస్తామని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

## -ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి డిమాండ్

**సూర్య జగిత్యాల**



ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి నాయకులు డిమాండ్ చేశారు. శనివారంఅఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డిఇఓ జగన్మోహన్ రెడ్డికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు అనేక రకమైన సమస్యలతో నడుస్తున్నాయని, ఫీజులు చెల్లించలేని పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించాలంటే కనీస మౌలిక సదుపాయాలు విద్యార్థులకు సరిపడా టీచర్లు గదులు మూత్రశాలలు లేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 25 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయుటకు మెగా డిఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అటెండర్, స్కావెంజర్ స్లీపర్ వంటి పోస్టులను భర్తీ చేయాలని లేని పక్షంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జగిత్యాల జిల్లా కార్యదర్శి అక్రమ్, ఉపాధ్యక్షులు మేకల సంజయ్, జిల్లా సహాయ కార్యదర్శి నాగరాజు, రాహుల్, జగిత్యాల రూరర్ అధ్యక్ష, కార్యదర్శులు మచ్చ నితిన్, తోట రాజేష్, నాయకులు తరుణ్, సతీష్, ప్రేమ్, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జడ్పిటిసి జన్మదిన వేడుకలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక రాజీవ్ గాంధీ బస్ స్టాండ్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద చందుర్తి జడ్పీటీసీ నాగం కుమార్ జన్మదిన వేడుకలను శనివారం రోజున కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సొంతనూరు భాను మాట్లాడుతూ నాగం కుమార్ మృదు స్వభావం కలవాడని మండల అభివృద్ధికి వ్యవహర్నిశలు కృషి చేస్తున్నాడని ఇదే స్ఫూర్తితో ఆయన మరెన్నో పదవులు చేపట్టి మండల సేవకు భాగ్యం కలిగించాలని ఆ భగవంతుని కోరుతున్నట్లు తెలిపారు ఆయన ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆ భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు జీవన్ రెడ్డి శ్రీనివాస్ మధు తిరుపతి భూపతి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంథని నియోజకవర్గ అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో 700 కోట్ల రూపాయలతో కోకా కోలా కంపెనీ తో ఒప్పందం చేసుకొని మంథని ప్రాంత నిరుద్యోగ యువతకు, ప్రజలకు ప్రత్యక్షంగా పరోక్షంగా పెద్ద సంఖ్యలో ఉపాధి కలిపిస్తున్న ఐటీ మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి ఈ ప్రాంత ప్రజలు రుణ పడి ఉంటారని మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్ అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండల కేంద్రంలోని కమాన్ పూర్ బస్ స్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి ఆధ్వర్యంలో ఐటీ మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్తాక్ లల్లూ రాంచందర్ గౌడ్ నర్సయ్య గౌడ్ కుక్క రవి గుంజపడుగు రవి అనవేన లక్ష్మి నారాయణ తదితరులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఢిల్లీలో మంత్రిని కలిసి సన్మానించిన చందుర్తి బిజెపి శ్రేణులు

**సూర్య చందుర్తి**



కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిసాన్ రెడ్డిని శనివారం రోజున చందుర్తి మండల బిజెపి శ్రేణులు ఢిల్లీలోని తన నివాసంలో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు అలాగే కేంద్ర హెూమ్ శాఖ సహాయం మంత్రి బండి సంజయ్ శనివారం పదవి బాధ్యతలు చేపట్టడంతో అతనిని కలిసి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపినట్లు చందుర్తి మండల బిజెపి నాయకులు తెలిపారు మంత్రులను కలిసిన వారిలో రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మార్త సత్తయ్య జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు సిరి కొండ శ్రీనివాస్ చందుర్తి మండల బిజెపి అధ్యక్షులు ఫోన్ చేస్తే రాకేష్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శిర్రం తిరుపతి తదితరులు ఉన్నట్లు వారు తెలిపారు

# రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని పల్లిమక్త గ్రామంలో రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.అధ్యక్షులుగా నాయిని ప్రభాకర్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా కదిరే ప్రతాపరెడ్డి,ప్రధాన కార్యద ర్శి అలిపిరి అంజిరెడ్డి,సలహాదారులు అలిపిరి ఆనంద ండ్డి, కోశాధికారి గా కదిరి దుర్గారెడ్డి లను ఎన్నుకున్నారు. నాయిని ప్రభాకర్ రెడ్డి మాట్లాడు తూ.. రెడ్డిల సంక్షేమం, ఐక్యతకు పనిచేస్తా మని,అలాగే మాపైనమ్మకం తో ఏకగ్రీవంగా ఎన్నుకున్న రెడ్డి సంఘం సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాల్లో మహిళ సంఘాలకు చేయూత

## -జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సంపత్ రావు

**సూర్య జగిత్యాల**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళ సంఘాల ఆర్థికాభివృద్ధి కి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని, అట్టి కార్యక్రమాలు విజయవంతం చేసేందుకు ఐకేపీ సిబ్బంది, మండల సమాఖ్య, గ్రామ సమాఖ్య సభ్యులు కృషి చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సంపత్ రావు అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా సమాఖ్య కార్యాలయంలో ఐకెపి ఎపియం లు,సి.సి.లు, మండల సమాఖ్య అధ్యక్షురాళ్ళ తో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళ సంఘాల ఆధ్వర్యంలో మహిళా శక్తి కుట్టు కేంద్రాల ద్వారా ప్రభుత్వ పాఠశాల లో ఏకారుప దుస్తులు తయారు చేసి,సకాలంలో దుస్తులు అందివ్వడం జరిగిందన్నారు. ఇందు కోసం కృషి చేసిన ఐకేపీ డీపీఎం లు, ఎపియం లు, సిసి లు,,వి.ఓ.ఏలను అభినందించారు. ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమల్లో గ్రామ సమాఖ్య ప్రతినిధులు చురుకుగా పాల్గొని ఆయా పాఠశాలల కార్యక్రమలను విజయవంతం చేయడం జరుగుతుందని వివరించారు. ఇంకా మహిళ శక్తి క్యాంటీన్ల ఏర్పాటుకు సంబంధించి ప్రణాళికలు తయారు చేయడం జరుగుతుందని ,ప్రభుత్వం పెద్ద ఎత్తున మహిళ సంఘాల అభి వృద్ధి కి పాటుపడుతుందన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా పనులు చేస్తూ విజయ వంతం చేయాలని అన్నారు.సెర్ప్ ఆదేశాల మేర కు రెండవ దశ దుస్తుల తయారీ కి సంబంధించి జిల్లా స్థాయిలో,మండల స్థాయిలో అలాగే మండ లంలో సి.సి.కి ఒక యూనిట్ చొప్పున స్టిచ్చింగ్ హబ్ ఏర్పాటుచేయాలని,అక్కడ దుస్తులు కత్తిరించడానికి మిషన్, ఒక కటింగ్ టేబుల్ ఇతర వస్తువులను ఉంచే విధంగా చేయాలని సూచించారు. అలాగే ప్రతి మండలం లో ఖాజాలు, గుండీలు కుట్టే మిషన్ల ఏర్పాటు,కుట్టే మహిళలకు ఆధునిక జూకి మిషన్లు కొనుగోలు చేయుటకు బ్యాంక్ లింకేజీ ద్వారా,స్త్రీనిధి ద్వారా, గ్రామ సంఘం ద్వారా రుణాలు ఇప్పించి యూనిట్లు ఏర్పాటు చేసేలా ప్రణాళిలు చేయాలని, ఇందుకోసం జిల్లా సమాఖ్య మండల సమాఖ్య ల ద్వారా పర్యవేక్షణ చేయడం జరుగుతుందని అన్నారు.అలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు లింకేజీ టార్గెట్ ప్రకారం ఎప్పటికప్పుడు అర్హులైన మహిళ స్వశక్తి సంఘాలకు రుణాలు ఇప్పించాలని అలాగే మర్కెటింగ్ కేంద్రాలకు సంబంధించి ఆడిట్ చేయించాలని ఇంకా పలు రకాల ఐకేపీ కార్యక్రమల గూర్చి మాట్లాడటం జరిగింది.ఇట్టి సమావేశంలో జిల్లా ఎపిడి చరణ్ దాస్,జిల్లా డిపియం లు మానిక్ రెడ్డి, విజయ లక్ష్మి,వెంకటేశ్, మల్లేశ్,జిల్లా సమాఖ్య సభ్యులు, ఏపియం లు,డియంజి లు,సి.సి.లు పాల్గొన్నారు.

## డిల్లిలో కేంద్ర మంత్రిని కలిసిన బీజేపీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి

**సూర్య ఇల్లందకుంట**



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని శనివారం ఢిల్లీలోని వారి హోం శాఖ కార్యాలయంలో ఇల్లంద కుంట మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుప తి రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి కేంద్ర మంత్రిగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా వారిని శాలువాతో సన్మానించి, పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ ఒక సామాన్య కార్యకర్తగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వ్యక్తి అని , తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని బలోపేతం చేయడం కోసం బీజేపీ జాతీయ నాయకత్వం బండి సంజయ్ ని గతంలో రాష్ట్ర అధ్యక్షులుగా నియమించిందని, అతని నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ గణనీయంగా పుంజుకుందని, రాష్ట్రంలోని మారుమూల గ్రామాలకు సైతం బిజెపి పార్టీని విస్తరించే విధంగా బండి సంజయ్ పని చేశారని కొనియాడారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడడంలో బండి సంజయ్ పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు. శనివారం ఢిల్లీలోని కేంద్ర హోంశాఖ కార్యాలయంలో వారిని కలవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

## వికాస్ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్

**సూర్య సిరిసిల్ల టౌన్**



వికాస్ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్ చేపట్టారు. వికాస్ కళాశాలలో చదివిన విద్యార్థులకు ప్రత్యేకంగా జాబ్ మేళాను కండక్ట్ చేయగా మంచి స్పందన వచ్చింది. సిరిసిల్ల వికాస్ డిగ్రీ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థుల కోసం ప్రత్యేకించి జాబ్ మేళాను ఏర్పాటు చేశారు.ఈ జాబ్ మేళాలో ఐటి,నాన్ ఐటి కంపెనీలతోపాటు బ్యాంకులలో ఉద్యోగాలకై ఇంటర్వ్యూలు నిర్వహించారు.2021 నుండి ఇప్పటివరకు వికాస్ డిగ్రీ కళాశాలలో చదివిన విద్యార్థులు భారీగా తరలివచ్చి ఈ జాబ్ మేళాలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్,డైరెక్టర్ గుగ్గిల జగన్ గౌడ్ మాట్లాడుతూ యువత అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని,తమ టాలెంట్ బట్టి ఉద్యోగాల్లో అవకాశం లభిస్తుందని అన్నారు.మా కళాశాలలో విలువలతో కూడిన విద్యతోపాటు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు జగన్ గౌడ్ తెలిపారు. శనివారం నిర్వహించిన ఇంటర్వ్యూలో 55 మంది విద్యార్థులను సెలెక్ట్ చేశారు.వారికి కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి చేతులమీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్ కాపీలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,వైద్య శివప్రసాద్,కుడిక్యాల రవి,నేరేళ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల సత్వర పరిష్కారానికే సదస్సులు

### -చైర్ పర్సన్ కేఎన్ గుట్ట

**సూర్య హుజురాబాద్**



హుజురాబాద్ డివిజన్ లోని విద్యుత్ వినియోగదారులకు ఉన్న సమస్యల సత్వర పరిష్కారానికి విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక (సదస్సు) ఏర్పాటు చేసినట్లు సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ కేఎన్ గుట్ట అన్నారు. శనివారం హుజురాబాద్ లోని 33 బై 11 కెవి సబ్ స్టేషన్ లో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హుజురాబాద్ డివిజన్ లోని వివిధ ప్రజాప్రతినిధులు, విద్యుత్ వినియోగదారులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్న వాటిని తెలుసుకొని, వాటి పరిష్కారానికి సత్వర న్యాయం జరగడానికి సదస్సులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వినియోగదారుని సమస్యను నిర్దేశించిన కాలంలో విద్యుత్ పంపిణీ సంస్థ అధికారులు పరిష్కరించలేక పోయినప్పుడు ఫోరం దృష్టికి తగిన ఆధారాలతో లిఖితపూర్వకంగా తెలియజేస్తే ఫోరం వినియోగదారుని సమస్య పరిష్కారంతో పాటు సేవా అమలులో జాప్యానికి పరిహారం కూడా అందిస్తుందని ఆయన అన్నారు. విద్యుత్ మీటర్లలో పలు వోల్టేజ్ హెచ్చుతగ్గులు, కేటగిరి మార్పు, కొత్త సర్వీసుల విడుదల జాప్యం, యజమాని పేరు మార్పిడి, లోడ్ వివాదం, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, ట్రాన్స్ ఫార్మర్ వివాదం, నాన్ ఫ్రీ నుండి ఫ్రీ గా మార్చడం లాంటి అనేక సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. చరణ్ దాస్, ఎన్. నరేందర్, డిఈ లక్ష్మారెడ్డి, ఏఈలు వీరాచారి, శ్రీనివాస్ గౌడ్, అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని కప్పతల్లి ఆటలు

**సూర్య కోనరావుపేట**



వర్షాలు పడకపోవడంతో “వర్షాలు కురవాలి వానదేవుడో పంటలు బాగా పండాలి వానదేవుడో” అంటూ పాటలు పాడుతూ కప్పతల్లి ఆటలు ఆడిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని మంగళ్ళపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. వర్షాలు కురవాలని పెద్ద మనుషులే కాదు చిన్నారులు సైతం మేమున్నామంటూ ముందుకొచ్చారు. చిన్నారులు అంతా కలిసి రోకలి పట్టుకుని వాడ వాడ తిరుగుతూ వర్షాలు కురవాలని కప్ప తల్లిపై నీళ్ళు పోస్తూ వరుణ దేవుణ్ణి వేడుకున్నారు. వర్షాలు కురవాలని ఇల్లిల్లూ తిరుగుతూ కప్పతల్లి ఆట ఆడుతూ పాటలు పాడారు.. భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా మహిళలు చిన్నారులపై బిందెలతో నీళ్ళు పోశారు.

## అక్రమంగా గోవులను తరలించకుండా చెక్ పోస్ట్‌ను ఏర్పాటు చేయాలి

**సూర్య కథలాపూర్**



అక్రమంగా గోవులను తరలించకుండా మండల సరిహద్దు గ్రామం కలిగోట శివారులో చెక్ పోస్ట్ ఎర్పాటు చేయాలని బి జె వై ఎం నాయకులు ఎస్సై నవీన్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బి జె వై ఎం జిల్లా ఉపాధ్యక్షుడు మల్యాల మారుతి మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా గోవులను వదించేందుకు తరలిస్తారని దాన్ని అడ్డుకునేందుకు మండల సరిహద్దు శివారులో చెక్ పోస్ట్ ను ఎర్పాటు చేసి గోవులను రక్షించాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా బి జె వై ఎం జిల్ల నాయకులు కాసోజీ ప్రతాప్, మండల ప్రధాన కార్యదర్శి గండ్ర విజయ్ రావ్, బి జె వై ఎం నాయకులు అల్గొట్ ప్రమోద్, మల్యాల శ్రీఖర్, గౌడ్ తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఉపసర్పంచ్

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు సుధగోని మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నం అనిల్ గౌడ్ బాధిత కుటుంబాన్ని పార్టీ నాయకులతో పరామర్శించి వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నార్ల అశోక్, సుధగోని శ్రావణ్, మార్క సారయ్య,సుధగోని వెంకటరమణ, ఖమ్మం వెంకన్న ,జంగా కొమురయ్య,తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్ కోసం మహాధర్నాలో పాల్గొన్న తిమ్మాపూర్ నాయకులు

**సూర్య తిమ్మాపూర్**



బిసి రిజర్వేషన్ కోసం ఇందిరా పార్క్ వద్ద మహాధర్నాలో పాల్గొన్నానని పోన్నం అనీల్ గౌడ్ తెలిపారు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్యకు రాజరాం యాదవ్‌కు, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు అర్ ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి, కులగణన బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి.శాస్త్రీయ పద్ధతిలో కులగణన నిర్వహించాలి.కులగణన విధివిధానాల కోసం నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలి.స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతానికి రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి విజయభేరీ సభలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేతుల మీదుగా ప్రకటించిన బీసీ డిక్లరేషన్ కు కాంగ్రెస్ కట్టుబడి ఉండాలని అన్నారు. బీసీ డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తే.. దాదాపు 23 వేల పైచిలుకు ప్రజాప్రతినిధులు అయ్యే అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. కుల గణన, సామాజిక న్యాయం పేరుతో అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ధి పొందిన కాంగ్రెస్ మరోసారి బీసీలను మోసం చేసేందుకు సిద్ధమైందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఒక మాట, తర్వాత మరో మాట మాట్లాడటం..రేవంత్ రెడ్డి రెండు నాల్కల ధోరణికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలొ బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ మండలంలోని రొంపి కుంట గ్రామపంచాయతీ పరిధిలో గల తెనుగు పల్లె గ్రామానికి చెందిన చొప్పరి శంకర్ బర్ల కాపరిగా జీవనోపాధి పొందుతున్నాడు. ప్రమాదవశాత్తు అతని యొక్క పూరి గుడిసె కాలిపోయింది. ఆ విషయం తెలుసుకున్న కమాన్పూర్ ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు వారి ఇంటికి పోయి కాలిపోయిన పరిసరాలను గ్రహించి వారిని ఓదార్చి వారికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కమాన్పూర్ మండల అధ్యక్షులు అంబటి కనకయ్య, రాష్ట్ర మానవ వికాస వేదిక కళా మండలి అధ్యక్షుడు దాసరి రామస్వామి, కమాన్పూర్ మాజీ ఎంపీపీ మల్యాల రామచందర్ గౌడ్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం కమిటీ సభ్యులు సహాయ కార్యదర్శి దాసరి రామచందర్, కోశాధికారి పొన్నగంటి రవి, ప్రచార కార్యదర్శి గోడిసెల స్వామి, వార్డు మెంబర్ కాసరవి, తదితరులు పాల్గోన్నారు.